


అక్రమ రెసిడెన్షియల్ భవనంలో.. కమర్షియల్ కార్యకలాపాలు.. పి.జి హాస్టల్ నిర్వహణ..

పెన్ పవర్
తెలంగాణ రౌండప్

# మేడ్చల్ కండ్లకోయలో..!
# పి.జి హాస్టల్‌ల దందా..!

అసలు పేయింగ్ గెస్ట్ హాస్టల్‌ల నిర్వహణకు ఎవరి అనుమతులు కావాలి..? ఎలాంటి భవన నిర్మాణాల్లో ఈ పి.జి హాస్టల్స్ కొనసాగించవచ్చు..? 'ఆక్యుపెన్సీ సర్టిఫికేట్' లేని అక్రమ భవన నిర్మాణాల్లో 'పిజీ' సెంటర్‌ల వ్యాపారం సరైనదేనా..? సంబంధిత అధికారులు ఎందుకింత నిర్లక్ష్యం వహిస్తున్నారు..? నిబంధనలు ఉల్లంఘించిన రెసిడెన్షియల్ భవనాలలో ఈ పి.జి హాస్టల్‌ల నిర్వహణ ఎంతవరకు సేఫ్..? అన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి.. మున్సిపల్ సర్కిల్ అధికారులు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్, పోలీస్ యంత్రాంగం ఈ తప్పుడు హాస్టల్‌ల నిర్వహకులపై తక్షణ చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తు ప్రమాదాలకు సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సిన అవసరం ఉంటుందని పలువురు ఆరోపిస్తున్నారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 26:

- నిబంధనలు ఉల్లంఘించిన ప్రమాదకర అక్రమ కట్టడాల్లో 'పి.జి'ల వ్యాపారం..
- అడ్వాన్స్ పేరుతో సెక్యూరిటీ డిపాజిట్‌గా డబ్బులు వసూలు చేస్తున్న నిర్వహకులు..
- తిరిగి ఇవ్వమంటే రూల్స్ మాట్లడుతూ, ఎగవేత ధోరణితో వ్యవహరిస్తున్న వైనం..

- అధికారుల 'నిఘా' లేకపోవడంతో, నిరాటంకంగా సాగుతున్న పి.జి హాస్టల్‌లు..
- మేడ్చల్ సర్కిల్-60 పరిధి కండ్లకోయలో కుప్పలు తెప్పలుగా అక్రమ పి.జి హాస్టల్స్..!
- ఈ అక్రమ వ్యాపారంపై వెంటనే దృష్టి పెట్టకపోతే..! ప్రమాదాలకు అవకాశం..
- పి.జి హాస్టల్ ఒక్కో గదిలో ముగ్గురు-నలుగురికి బస ఏర్పాటు..

- అనుమతులు రెండంతస్తులు, అదనంగా మరో రెండు ఫ్లోర్‌లు..!
- సెట్‌బ్యాకులు జీరో.. స్టిల్ట్(పార్కింగ్)లో గదులు నిర్మించి దర్జాగా వ్యాపారం..
- ఇలాంటి తప్పుడు భవనాలపై టౌన్‌ప్లానింగ్ పర్యవేక్షణ లేక ప్రమాదకరంగా 'పి.జి'లు..
- నిబంధనలకు విరుద్దంగా విద్యుత్ అధికారుల ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు..
- ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ తప్పనిసరి నిబంధనలకు తిలోదకాలు..
- పేయింగ్ గెస్ట్(పి.జి) హాస్టల్ నిర్వహణ పేరుతో భోజన సౌకర్యం కూడా..



మేడ్చల్ సర్కిల్ సిఎంసి పరిధి కండ్లకోయలో పి.జి హాస్టల్ నిర్వహిస్తున్న అక్రమ నిర్మాణం..



నిబంధనలు ఉల్లంఘించిన, ఓసి లేకపోయినా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు..

-4లో

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఏసీబీ వలలో శామీర్‌పేట
# తహసీల్దార్



- రూ.2 లక్షలు తీసుకుంటూ పట్టుబడ్డ సుచరిత, ఆమె డ్రైవర్
- 30 ఎకరాల భూమి కన్వర్షన్‌కు రూ.30 లక్షలు డిమాండ్

-4 లో

## కోకాపేట్ కొత్తచెరువులో హైడ్రా యాక్షన్..
## గోల్డ్ ఫిష్ విల్లాస్ ప్రహరీ గోడ కూల్చివేత!

- కొత్తచెరువును గోల్డ్ ఫిష్ విల్లాస్ ఆక్రమించినట్టు గుర్తింపు
- భారీ యంత్రాలతో విల్లాస్ ప్రహరీ గోడ కూల్చివేత
- చెరువు చుట్టూ శాశ్వత ఫెన్సింగ్ నిర్మిస్తున్న అధికారులు



హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్ నార్సింగి పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలోని కోకాపేట్ కొత్తచెరువు పునరుద్ధరణ పనులు ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా చెరువుల పరిరక్షణే లక్ష్యంగా అక్రమ కట్టడాలపై విరుచుకుపడుతున్న హైడ్రా అధికారులు మరోసారి గట్టి చర్యలు చేపట్టారు. కొత్తచెరువు పరిధిని (ఎఫ్‌టీఎల్/బఫర్ జోన్) ఆక్రమించి నిర్మించినట్లు గుర్తించిన ప్రముఖ "గోల్డ్ ఫిష్ విల్లాస్"కు చెందిన ప్రహరీ గోడను హైడ్రా సిబ్బంది భారీ యంత్రాలతో కూల్చివేశారు.

-4 లో

# మేడ్చల్ కండ్లకోయలో..! పి.జి హాస్టల్‌ల దందా..!

**కండ్లకోయలో పి.జి హాస్టల్ నిర్వహిస్తున్న ఈ భవనానికి, టిజి-బిపాస్ చట్టప్రకారం నిర్మాణ అనుమతులు మంజూరు చేసినప్పటికీ..! టౌన్‌ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ లేదని స్పష్టమవుతుంది.. రెండు పర్మిషన్‌లలో సూచించిన నిబంధనలు పక్కనపెట్టి, ఒకే భవనంగా నిర్మించారు.. ప్రమాదాల నివారణకు పేర్కొన్న సెట్‌బ్యాకులు ఆక్రమించి నిర్మాణం పూర్తి చేశారు.. స్టిల్ట్(పార్కింగ్)లో గదులు నిర్మించారు.. రెండు పర్మిషన్‌లలో రెండంతస్తులకు మాత్రమే అనుమతించారు.. నిర్మాణ దారుడు అదనంగా మరో రెండు అంతస్తులు నిర్మించారు.. ముఖ్యంగా నిర్మాణం రెసిడెన్షియల్ అయినప్పటికీ, కమర్షియల్‌గా హాస్టల్‌కు వినియోగిస్తున్నారు.. చివరికి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ లేకపోయినా విద్యుత్ శాఖ నుండి ప్రైవేటు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయడం గమనార్హం..**

-3 పేజి తరువాయి

మేడ్చల్ సర్కిల్-60 సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కండ్లకోయ విలేజ్‌లో అక్రమ పి.జి. హాస్టల్‌ల దందా హద్దు మీరుతోంది.. అనుమతులు ఒకరకంగా, నిర్మాణం మరోరకంగా, నిబంధనలకు విరుద్దంగా నిర్మించిన అక్రమ రెసిడెన్షియల్ భవన నిర్మాణాల్లో..! కమర్షియల్ కార్యకలాపాల్లో భాగంగా, ఈ పి.జి హాస్టల్‌ల నిర్వహణ చర్చనీయాంశంగా మారింది.. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కూడా లేకపోవడం మరింత రెచ్చిపోతున్నారు.. పి.జి హాస్టల్‌ల వ్యాపారం ఎక్కడైనా, ఎలాగైనా చేసుకోవచ్చని, నిర్వహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.. కండ్లకోయ గ్రామం పరిసరాలలో కళాశాలలకు చెందిన విద్యార్థులు, పలు కంపెనీల ఉద్యోగులు, బ్యాచిలర్‌లకు పి.జి హాస్టల్‌లు అవసరమే అయినప్పటికీ, భవన నిర్మాణానికి సంబంధించిన భద్రతా ప్రమాణాలు కూడా పాటించాలి.. భద్రతా ప్రమాణాలతో కూడిన, కమర్షియల్ భవనాలలో మాత్రమే నిర్వహించాల్సిన, పి.జి హాస్టల్‌లు ప్రమాదకర అక్రమ నిర్మాణాలలో పేయింగ్ గెస్ట్ హాస్టల్‌ల దందా కొనసాగుతుంది.. కండ్లకోయ గ్రామం, పరిసరాలలో దాదాపు పదుల సంఖ్యలో ఈ ప్రైవేటు పి.జి వసతిగృహాలు ఉన్నట్టు సమాచారం.. ఆ గ్రామంలో ఓ హాస్టల్ నిర్వహకుడు అహంకార పూరిత ధోరణితో వ్యవహరించిన తీరు, ఈ అక్రమ పి.జి హాస్టల్‌ల వ్యవహారాన్ని బట్టబయలు చేసింది..

## నిబంధనలు ఉల్లంఘించిన ప్రమాదకర రెసిడెన్షియల్ భవనం..

మేడ్చల్ సర్కిల్-60 సిఎంసి పరిధిలోని కండ్లకోయ గ్రామంలో, నిబంధనలకు విరుద్దంగా నిర్మించిన, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ లేని, ఓ అక్రమ నిర్మాణంలో "నెస్ట్ ప్రైమ్- స్టే ఫర్ బోయ్స్" పేరుతో పి.జి హాస్టల్ నిర్వహిస్తున్నారు.. హాస్టల్ నిర్వహకులు రూల్స్ మాట్లాడటమే కాక, సెక్యూరిటీ డిపాజిట్ ఇవ్వమని, చెప్పడం గమనార్హం.. ఓ ఇద్దరు పేరుమీద "2024 ఆగష్టు 7న" రెండు నిర్మాణాలు "స్టిల్ట్ (పార్కింగ్)ం2" అంతస్తులకు, గత గుండ్లపోచంపల్లి మున్సిపల్ నుండి అనుమతులు పొందారు.. అయితే నిర్మాణం మాత్రం రెండు భవనాలు కలిపి, నిబంధనలకు పాతరేసి, ఒకటే భారీ భవనాన్ని నిర్మించారు.. అదనంగా రెండు అంతస్తులు అక్రమంగా నిర్మించారు.. ప్రమాదాల భారీన పడకుండా, టిజి-బిపాస్ చట్టానికి లోబడి, భవనం చుట్టూ సూచించిన సెట్‌బ్యాకులను కూడా, ఆక్రమించి ఒక ప్రమాదకర భవనాన్ని నిర్మించారు.. రెండు పర్మిషన్‌లలో పార్కింగ్ కోసం కేటాయించిన 'స్టిల్ట్'లోనూ గదులు నిర్మించారు.. ఇన్ని తప్పులున్న భవనానికి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ పొందడం అసాధ్యం.. మరోవైపు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ లేకుండా, సంబంధిత అక్రమ భవనంలో నివాసమే ఉండకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ..! ఏకంగా కమర్షియల్ కార్యకలాపాలు, పి.జి హాస్టల్ నిర్వహిస్తుంటే సంబంధిత అధికారులు మౌనం వహించడం, పలు అనుమానాలను రేకెత్తిస్తుంది..

## పి.జి. హాస్టల్‌ల నిర్వహణకు ఎవరి అనుమతి..?

హాస్టల్ నిర్వహణపై సంబంధిత అధికారులు దృష్టి సారించక పోవడం వల్లనే ఈ పి.జి హాస్టల్‌లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి.. హాస్టల్ భవనానికి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ ఉంటేనే, మిగతా అనుమతులకు అవకాశం ఉంటుంది.. అదే లేకపోతే అడ్డదారుల్లోనే హాస్టల్‌ల నిర్వహణ కొనసాగుతుంది.. కండ్లకోయ గ్రామంలో పి.జి హాస్టల్‌లు దాదాపుగా అక్రమంగానే నిర్వహిస్తున్నారని సమాచారం.. పి.జి హాస్టల్ నిర్వహించేందుకు, కమర్షియల్ భవనం తప్పనిసరి, భవనానికి సంబంధించిన ఆక్యుపెన్సీ సర్టిఫికేట్, స్థానిక మున్సిపల్ సర్కిల్ నుండి ట్రేడ్ లైసెన్స్, పోలీసుల నుండి ఎన్‌వోసి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నుండి అనుమతి తప్పనిసరి ఉండాలి.. కానీ ఈ హాస్టల్‌లకు ఏ అనుమతులు ఉన్నాయో సంబంధిత అధికారులే తేల్చాలి..

# ఏసీబీ వలలో శామీర్‌పేట తహసీల్దార్

**రూ.2 లక్షలు తీసుకుంటూ పట్టుబడ్డ సుచరిత, ఆమె డ్రైవర్**

**30 ఎకరాల భూమి కన్వర్షన్‌కు రూ.30 లక్షలు డిమాండ్**





**శామీర్‌పేట/జవహర్‌నగర్, పెన్ పవర్, మే 26 :** మేడ్చల్-మలాజిగిరి జిల్లా శామీర్‌పేట తహసీల్దార్ సుచరిత, ఆమె డ్రైవర్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలలో చిక్కారు. అలియాబాద్ ప్రాంతంలో 30 ఎకరాల భూముల కన్వర్షన్ కోసం రైతుల నుంచి రూ.30 లక్షలు డిమాండ్ చేసినట్టు సుచరితపై ఫిర్యాదులు రావడంతో ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ ఇన్‌స్పెక్టర్ మురళీమోహన్, సిబ్బంది మంగళవారం ఆమె కార్యాలయంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఆ సమయంలో రైతుల నుంచి డ్రైవర్ రూ.2 లక్షలు స్వీకరించి సుచరితకు అందజేస్తుండటంతో ఇద్దరినీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారిని అక్కడే పలు గంటలపాటు సుదీర్ఘంగా ప్రశ్నించారు. శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయం గతంలో కూడా అవినీతి ఆరోపణలతో వార్తల్లో నిలిచింది. 2024లో ఎమ్మార్వో సత్యనారాయణ రూ.2 లక్షల లంచం కేసులో డ్రైవర్‌తో కలిసి ఏసీబీకి చిక్కడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. సుచరితపై అవినీతి ఆరోపణలు రావడం ఇదేమీ కొత్తకాదు. గతంలో ఆమె కాప్రా తహసీల్దార్‌గా పనిచేసినప్పుడు జవహర్‌నగర్‌లోని ప్రభుత్వ భూమిలో మహిళాశక్తి భవన్ పేరిట అక్రమంగా కోట్ల రూపాయలు ఆర్జించినట్టు బహిరంగంగానే విమర్శలు వినిపించాయి.

### ఏసీబీ వలలో వడ్డేపల్లి సర్వేయర్

**వడ్డేపల్లి:** పొలం సర్వే చేయడానికి ఓ సర్వేయర్ రైతు నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన ఘటన జోగుళాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లిలో చోటుచేసుకున్నది. ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ వివరాలు ప్రకారం.. వడ్డేపల్లి మండలంలోని కొంకల గ్రామానికి చెందిన ఓ రైతుకు చెందిన నాలుగు ఎకరాల 14 గుంటల భూమి సర్వే చేయడానికి సర్వేయర్ బ్రహ్మయ్య రూ.20 వేలు లంచం అడిగాడు. ఈ మేరకు రూ.15 వేలకు ఒప్పందం చేసుకున్న రైతు.. అడ్వాన్సుగా రూ. 5వేలు ఇచ్చాడు. మంగళవారం మధ్యాహ్నం కార్యాలయం వద్ద రైతు నుంచి సర్వేయర్ బ్రహ్మయ్య రూ.10వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ మేరకు సర్వేయర్ బ్రహ్మయ్యపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్టు డీఎస్పీ తెలిపారు.

# డ్రైవర్‌పై వేటు వెనక్కి.. విధుల్లో కొనసాగించాలని మంత్రి పొన్నం ఆదేశం

- డ్రైవర్ అశోక్‌ను తొలగించాలన్న నిర్ణయాన్ని మార్చుకోవాలని మంత్రి పొన్నం సూచన
- రైతుల పక్షాన మాట్లాడటాన్ని స్వాగతిస్తున్నామన్న రవాణా శాఖ మంత్రి
- పెట్రోల్ ధరలపై నిరసన కన్నా, ధాన్యం కొనాలని కాంగ్రెస్ నేతలకు డ్రైవర్ సలహా
- డ్రైవర్‌ను తొలగించడంపై బీఆర్ఎస్, ఇతర విపక్షాల నుంచి తీవ్ర విమర్శలు
- ఫిర్యాదుతో డ్రైవర్‌ను విధుల నుంచి తప్పించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ లేఖ




**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ నేతల నిరసనపై విమర్శలు చేశాడన్న ఆరోపణలతో ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్‌ను తొలగించడంపై చెలరేగిన వివాదానికి తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెరదించారు. డ్రైవర్ అశోక్‌పై తీసుకున్న చర్యను వెనక్కి తీసుకోవాలని, అతడిని విధుల్లో కొనసాగించాలని యాజమాన్యానికి సూచించినట్టు ఆయన మంగళవారం తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. "డ్రైవర్ అశోక్ ఆర్టీసీ ఉద్యోగి కాదు, కేవలం అద్దె బస్సు డ్రైవర్ మాత్రమే. అయినప్పటికీ, అతను రైతుల పక్షాన మాట్లాడాడు. దానిని మేము స్వాగతిస్తున్నాం. అందుకే అతడిని ఉద్యోగం నుంచి తొలగించవద్దని బస్సు యాజమాన్యానికి సూచించాం" అని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవడానికి అన్ని చర్యలు తీసుకుంటోందని, ఈ విషయాన్ని విపక్షాలు రాజకీయం చేయవద్దని హితవు పలికారు.

**అసలేం జరిగిందంటే..**

సోమవారం జగిత్యాల నుంచి ధర్మపురికి బస్సు నడుపుతున్న సమయంలో, పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ చేపట్టిన ధర్నాపై డ్రైవర్ అశోక్ స్పందించారు. నిరసనల కన్నా రైతుల నుంచి మొక్కజొన్న, పత్తి వంటి పంటలను కొనుగోలు చేయడంపై దృష్టి పెట్టాలని ఆయన సూచించినట్టు తెలిసింది.

ఈ వ్యాఖ్యలపై స్థానిక కాంగ్రెస్ నేత ఒకరు ఫిర్యాదు చేయడంతో, డ్రైవర్‌ను తక్షణమే విధుల నుంచి తప్పించాలని బస్సు యజమానికి జగిత్యాల డిపో మేనేజర్ లేఖ రాశారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ నేతలు హరీశ్ రావు, కవిత తీవ్రంగా స్పందించారు. ప్రశ్నించిన వారి ఉద్యోగాలు తీసేయడం అప్రజాస్వామికమని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు గంగుల కమలాకర్, జీవన్ రెడ్డి.. ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌ను కలిసి అశోక్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విపక్షాల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది.

# కోకాపేట్ కొత్తచెరువులో హైడ్రా యాక్షన్.. గోల్డ్ ఫిష్ విల్లాస్ ప్రహరీ గోడ కూల్చివేత!

-3 పేజి తరువాయి

ఈ కూల్చివేత సమయంలో హైడ్రా సిబ్బందితో పాటు ఇరిగేషన్ శాఖ అధికారులు కూడా సంఘటనా స్థలంలోనే ఉండి పనులను పర్యవేక్షించారు. స్వాధీనం చేసుకున్న చెరువు భూభాగం భవిష్యత్తులో మళ్లీ ఆక్రమణదారుల చేతుల్లోకి వెళ్లకుండా ఉండేందుకు అధికారులు తక్షణ రక్షణ చర్యలు ప్రారంభించారు. అందులో భాగంగా చెరువు చుట్టూ శాశ్వత ప్రాతిపదికన ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పనులను అధికారులు అక్కడికక్కడే మొదలుపెట్టారు.రాష్ట్రంలో చెరువుల పరిరక్షణ, సహజ నీటి వనరుల సంరక్షణ, భూ ఆక్రమణల నివారణే ధ్యేయంగా ప్రభుత్వం ఈ ప్రత్యేక చర్యలు చేపడుతోందని అధికారులు స్పష్టం చేశారు.

## రాజాసింగ్‌కు సైబర్ కేటుగాడి ఫేక్ కాల్.. ప్రమాదం నుంచి తప్పించుకున్న రాజాసింగ్!

- ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో అడిషనల్ సెక్రటరీ దిలీప్ అని పరిచయం చేసుకున్న కేటుగాడు
- డిప్యూటీ సీఎం పీఏకు ఫోన్ చేసి అలాంటి వ్యక్తి ఎవరూ లేరని నిర్ధారించుకున్న రాజాసింగ్
- ఎమ్మెల్యేలు అప్రమత్తంగా ఉండాలని రాజాసింగ్ హెచ్చరిక



**హైదరాబాద్ పెన్ పవర్:** సెలబ్రిటీల నుండి సామాన్యుల వరకు చాలామందిని సైబర్ నేరగాళు బురిడీ కొట్టిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను లక్ష్యంగా చేసుకుని కుచ్చుటోపీ పెట్టేందుకు ప్రయత్నించారు. ప్రభుత్వ ఉన్నతాధికారిగా పరిచయం చేసుకుని ఒక గుర్తు తెలియని వ్యక్తి మోసానికి తెరలేపగా, అప్రమత్తమైన రాజాసింగ్ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఈ ఫేక్ కాల్ ఉదంతంపై ఆయన స్వయంగా ఒక వీడియోను విడుదల చేసి వివరాలు వెల్లడించారు.రాజాసింగ్ తెలిపిన వివరాల ప్రకారం... నిన్న సాయంత్రం ఆయనకు ఒక గుర్తు తెలియని నంబర్ నుంచి కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి తాను ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో అడిషనల్ సెక్రటరీ దిలీప్ కుమార్‌ని అంటూ పరిచయం చేసుకున్నాడు. "ప్రధాన మంత్రి వికసిత్ భారత్" పథకం కింద తెలంగాణలో ప్రతి నియోజకవర్గానికి రూ.3 కోట్లు మంజూరయ్యాయని, దీని ద్వారా నియోజకవర్గ యువతకు 50 శాతం సబ్సిడీతో రూ.10 లక్షల రుణాలు ఇస్తామని నమ్మబలికాడు. అన్నింటిలో ముందుండే మీరు ఈ స్కీమ్‌కు ఎందుకు అప్లై చేయలేదని ప్రశ్నిస్తూ.. ఇవాళ రాత్రిలోపే ఆధార్ కార్డ్ వివరాలు పంపాలని ఒత్తిడి చేశాడు.ఈ గడువు విధింపుతో అనుమానం వచ్చిన రాజాసింగ్... వెంటనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీఏకు ఫోన్ చేసి క్రాస్ చెక్ చేసుకున్నారు. ఆర్థిక శాఖలో దిలీప్ కుమార్ అనే అధికారి ఎవరూ లేరని, అసలు అలాంటి స్కీమే లేదని తేలడంతో అది ఫేక్ కాల్ అని నిర్ధారించుకున్నారు. నియోజకవర్గ ప్రగతి కోసమని ఆశపడి ప్రజాప్రతినిధులు ఇలాంటి మోసాల బారిన పడే ప్రమాదం ఉందని, రెండు తెలుగు రాష్ట్రాల ఎమ్మెల్యేలు అప్రమత్తంగా ఉండాలని రాజాసింగ్ హెచ్చరించారు. ఈ సైబర్ నేరగాడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

# మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి : అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:** మాదక ద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు, వాటి వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులకు సూచించారు.

జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా నియంత్రణకు చేపడుతున్న చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన ఎన్డీపీఎస్ కేసులు, మాదక ద్రవ్యాల సాగు నివారణ చర్యలు, విద్యార్థులు, యువత డ్రగ్స్ వినియోగించకుండా నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలపై నిరంతర నిఘా కొనసాగించాలని, గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వ్యక్తులను గుర్తించి వారికి వైద్య సేవలు, కౌన్సెలింగ్ అందించేలా చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ద్వారా బాధితులకు చికిత్స, మానసిక పరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తూ, విద్యాసంస్థలు, పబ్లిక్ ప్రదేశాల్లో డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

సమావేశంలో ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు



02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# రాబందుల రాజ్యం మనకొద్దు..







**వనపర్తి : పెన్ పవర్:** ఆదాని,అంబానీ లాంటి రాబందులను ప్రోత్సహిస్తూ నిరుపేదలను నిలువు ముంచుతోంది బిజెపి సర్కార్.ఇంధన పెంపుదలను నిరసిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో చేపట్టిన ఎద్దుల బండ్ల నిరసన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ కేంద్ర బిజెపి సర్కార్ మొదటి భోగిలో మోదీ రెండో భోగిలో ఆదాని అంబానీ లాంటి వారు ప్రయాణిస్తూ దేశాన్ని రాబందుల పిక్కుతింటున్నారని ఈ డబల్ ఇంజన్ సర్కారుకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ఎశ్రీఖ మేఘారెడ్డి, శివసేనరెడ్డి లు వనపర్తి లో ఎద్దుల బండ్లతో నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం ఇంధనంపై పెంచిన రేట్లు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.గంటలు మోగిస్తే చప్పట్లు కొట్టినంత మాత్రాన నిరుపేదల సమస్యలు తీరవని, ప్రజలకు అధిక భారం లేకుండా చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం అధిక ధరలను పెంచి ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు.భారతీయ జనతా పార్టీ నాయకులు వనపర్తి లో ధర్నాలు చేయడం సరికాదని బాధ్యత యుతంగా వ్యవహరించి మోడీ ఇంటి ముందల ధర్నాలు చేసి రాష్ట్రానికి ఏదైనా మేలు చేస్తే బాగుంటుందని ఆయన అన్నారు.మాయమాటలు చెప్పే అధికారులకు వచ్చిన మోడీ సర్కార్ ఇప్పటికే మూడు పర్యాయాలు ఏడున్నర రూపాయలను పెట్రోల్ డీజిల్ పై పెంచిందని పేర్కొన్నారు.మోడీ సర్కార్ ఇంధనం ధరలను వెంటనే తగ్గించకపోతే జిల్లా మండల గ్రామస్థాయిలోని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి మెడలు వంచాల్సి వస్తుంది అన్నారు.టిఆర్ఎస్ బిజెపి పార్టీలు మంచి దోస్తాన్ మైంటైన్ చేస్తున్నాయని వారి కార్యకలాపాలు నిరసిస్తూ మనం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారుదేశంలోని 19 రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వమే ఉందని మరి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయడం లేదంటూ నిలదీశారు.వడ్ల కొనుగోలు నీతులు చెప్పే నాయకులు వడ్ల కష్టాలు పెంచడానికి మీరు పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలు వాస్తవం కాదా అన్నారు.ఎఫ్ సి ఐ లకు, గోదాములకు సంబంధించి ఎలాంటి చర్యలు చేపట్టకపోగా పైపెచ్చు ఇలాంటి మాటలు మాట్లాడడం సరికాదన్నారు.వారి నిరంకుష పాలనను నిరసిస్తూ అవసరమైతే ఢిల్లీ వరకు వెళ్లి నరేంద్ర మోడీ సర్కార్ను ముట్టడించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.తెలంగాణలో రేవంత్ రెడ్డి అనే ఇంజన్ ప్రభుత్వాన్ని కొనసాగిస్తుందని రానున్న రోజుల్లో కేంద్రంలోనూ రాహుల్ గాంధీ మరో ఇంజన్ గా మారతారని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్ మాజీ చైర్మన్లు, వనపర్తి నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పెద్దయించిన పాల్గొన్నారు

## కోకాపేట కొత్త చెరువులో ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్, మే 26: పెన్ పవర్:** హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. చెరువుల ఆక్రమణలపై కన్నెర్రజేసిన హైడ్రా, రహదారిని ఆక్రమించి నిర్మించిన షెడ్డులను తొలగించింది. రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, కోకాపేట విలేజ్లోని కొత్త చెరువు ఆక్రమణలను హైడ్రా తొలగించింది. ఎఫ్టీఎల్ పరిధిలో దాదాపు 1.20 ఎకరాల వరకూ ఆక్రమించి గోల్డ్ ఫిష్ విల్లాస్ కోసం ప్లే ఏరియాలు, పార్కుల నిర్మాణం చేపట్టినట్లు గుర్తించారు. లి చెరువులో మరో 20 ఎకరాల మేర పలు నిర్మాణ సంస్థల ఆక్రమణలు జరిగాయి. ఫెన్సింగ్ ఏర్పాటు చేసి చెరువును పలు నిర్మాణ సంస్థల ప్రతినిధులు కబ్జా చేసారు. లి హైడ్రాకు స్థానికుల నుంచి పెద్దయెత్తున ఫిర్యాదులు. చెరువును కాపాడాలంటూ వినతులు అందాయి. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖలతో కలిసి హైడ్రా పరిశీలించింది. కోకాపేట కొత్త చెరువు ఎఫ్టీఎల్ పరిధి మొత్తం 72 ఎకరాలు కాగా.. ఇందులో 22 ఎకరాల వరకూ ఆక్రమణలు జరిగినట్టు గుర్తించింది. ఆక్రమణలను నిర్ధారించుకున్నాక మంగళవారం రంగంలోకి దిగిన హైడ్రా, చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో ఆక్రమణలను తొలగించింది. ఫెన్సింగ్లతో పాటు.. రేకులతో ఏర్పాటు చేసిన ప్రహరీలను తొలగించింది.

# ముందు వడ్లు కొనమని మంత్రికి చెప్పినందుకు ఆర్టీసీ డ్రైవర్ పై వేటు

**జగిత్యాల: పెన్ పవర్:** వడ్లు కొనమని మంత్రికి చెప్పినందుకు ఒక ఆర్టీసీ డ్రైవర్ పై వేటు పడింది. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరల గురించి జగిత్యాలలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, జగిత్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ధర్నాకు దిగారు. నిరసన తెలుపుతుంటే ముందు వడ్లు కొనండని చెప్పినందుకు జగిత్యాల డిపోకు చెందిన బస్ డ్రైవర్ పై వేటు వేసి డ్యూటీకి రావద్దని రిమూవల్ లెటర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఇచ్చారు. అయితే తాను ఏ రాజకీయ పార్టీని లేదా నాయకుడిని విమర్శించలేదని, రైతుల గురించి మాత్రమే మాట్లాడానని డ్రైవర్ అశోక్ అంటున్నాడు. ఆర్ఎం నుంచి రిమూవల్ లెటర్ వచ్చిందని, డ్యూటీకి రావద్దని సూచించినట్లు వెల్లడించాడు.

# అరెస్ట్ కు సిద్ధం... బెయిల్ అడగను

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తాను చేసిన వ్యాఖ్యల వివాదంపై నమోదైన కేసుల విషయంలో రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను అరెస్ట్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, తాను అరెస్ట్‌కు సిద్ధంగా ఉన్నానని, ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించబోనని స్పష్టం చేశారు. "నాపై కేసు నమోదు చేశారు. ఆ మరుసటి రోజే నన్ను అరెస్ట్ చేస్తారని నాకు సమాచారం అందింది. నేను ఎక్కడికీ వెళ్లను, ఇంట్లోనే ఉంటాను, అరెస్ట్ చేసుకోండి. ఇప్పటివరకు నేను ముందస్తు బెయిల్ పిటిషన్ వేయలేదు, వేయను కూడా. కేసు కొట్టేయాలని క్వాష్ పిటిషన్ కూడా ఇంకా వేయలేదు. నేను అరెస్ట్‌కు సిద్ధం. చేసుకోండి" అని ఆయన సవాల్ విసిరారు.తన జీవితంలో అనేక అనుభవాలు ఉన్నాయని, జైలు జీవితం అనే అనుభవం మాత్రమే మిగిలి ఉందని ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యానించారు. "నాకు విద్యార్థి ఉద్యమాలు, ప్రజా పోరాటాలు, చట్టసభలు, మీడియాలో పనిచేసిన అనుభవాలు ఉన్నాయి. జైలు జీవితం అనుభవం లేదు. ఒకవేళ అది కూడా వస్తే, నా ఆత్మకథ రాసుకోవడానికి అదొక పరిపూర్ణమైన అధ్యాయం అవుతుంది" అని ఆయన పేర్కొన్నారు.కొన్ని రోజుల క్రితం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన కొన్ని వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. దీంతో జనసేన కార్యకర్తలు, నాయకులు ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫలితంగా ఆయనపై కేసులు నమోదయ్యాయి. అయితే, ఆ తర్వాత ప్రొఫెసర్ నాగేశ్వర్ తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. దీనిపై స్పందించిన జనసేన పార్టీ కూడా, ఆయన వ్యాఖ్యల ఉపసంహరణను ఆమోదిస్తూ ఈ వివాదానికి ముగింపు పలుకుతున్నట్లు అధికారికంగా తెలిపింది. అయినప్పటికీ, అరెస్ట్ ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వార్తల నేపథ్యంలో ప్రొఫెసర్ నాగేశ్వర్ తాజా వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

**ఆయనంటే నాకు గౌరవం**

ఇటీవల రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుకుంటున్నప్పుడు వైసీపీ నాయకుడిని (జగన్ ను) అరెస్ట్ చేయాలని కోరినట్లు, దానికి అమిత్ షా తనపై క్లాస్ తీసుకున్నట్లు ఆ విశ్లేషకుడు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. "ఆ రాజకీయ విశ్లేషకుడు అంటే నాకు గౌరవం ఉంది. కానీ విశ్లేషణ వేరు, వదంతులు వేరు. విశ్లేషకులు వాస్తవాల ఆధారంగా మాట్లాడాలి తప్ప, ఎవరో చెప్పారని విని మాట్లాడకూడదు. సర్దార్ పటేల్ తర్వాత అంతటి దృఢమైన హోంమంత్రి అమిత్ షా. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న వ్యక్తి ఆయన. అలాంటి వ్యక్తి గురించి తేలికగా మాట్లాడటం సరికాదు. ఒకవేళ నేరం జరిగితే చట్టం తనపని తాను చేసుకుపోతుంది. కోర్టులు, వ్యవస్థలు ఉన్నాయి. వాళ్లను జైల్లో పెట్టండి, వీళ్లను బయటకు తీయండి అని చెప్పడానికి నేనెవడిని? అలాంటి మాటలు మాట్లాడటం వ్యవస్థను అవమానించడమే. అయినా అదేం లాజిక్కో నాకు అర్థం కావడం లేదు. జగన్ ను జైల్లో పెడితే నేను సీఎం అవుతానా?" అని పవన్ మండిపడ్డారు.పార్టీలో నెలకొన్న అనైక్యత, అంతర్గత విభేదాలపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆవేదన, అసహనం వ్యక్తం చేశారు. బయటి శత్రువు దాడి చేయాలంటే లోపలున్న వాడే తలుపు తీయాలని, జనసేనలో కూడా అదే జరుగుతోందని వాపోయారు. "తమిళనాడులో ఒక హీరోని అభిమానిస్తే, అతని కోసం అభిమానులంతా ఏకతాటిపై నిలబడి సీఎంను చేశారు. కానీ ఇక్కడ నా అభిమానులు కూడా పాలిటిక్స్ అనగానే కులాలుగా, పార్టీలుగా విడిపోతున్నారు. పార్టీలోని కొందరు నాయకులే టీవీ ఛానెళ్లకు లీకులు ఇస్తున్నారు. ఒక అడుగు ముందుకు వేద్దామంటే మనవాళ్లే రెండు అడుగులు వెనక్కి లాగుతున్నారు. ఈ పరిస్థితి మారాలి" అని ఆయన అన్నారు.గడిచిన 12 ఏళ్లుగా ఎన్నో అవమానాలు, విమర్శలు భరించానని, పార్టీ శ్రేణుల కోసం ఎంతో సహనంగా ఉన్నానని, కానీ ఇకపై ఆ సహనం ఉండదని పవన్ తేల్చిచెప్పారు. "నా మౌనాన్ని బలహీనతగా తీసుకోవద్దు. భరించాను, సహించాను, అవసరమైతే తాట తీస్తానని గతంలోనే చెప్పాను. అది సినిమా డైలాగ్ కాదు, నాలోని సగటు మనిషి ఆవేదన. ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే, దాడి చేస్తే నవ్వుతూ భరించడానికి నేను సిద్ధంగా లేను. ప్రతి చర్యకు ప్రతిచర్య ఉంటుంది. ఇకపై పరిణామాలు తీవ్రంగా ఉంటాయి" అని గట్టిగా హెచ్చరించారు.

# తెలంగాణ ఎన్నికల్లో బీజేపీకి ప్రజల మద్దతు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ-యూఎస్ఏ ఆధ్వర్యంలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాధవి కొల్లికి రాయల్ ఆల్బర్ట్ ప్యాలెస్‌లో ఘన స్వాగతం లభించింది. పశ్చిమ బెంగాల్ ఎన్నికల ప్రచారంలో తన అనుభవాలను పంచుకున్నారు. అక్కడ క్షేత్రస్థాయిలో కార్యకర్తలతో కలిసి పనిచేసిన విధానాన్ని వివరిస్తూ, ప్రజలు గత ప్రభుత్వంపై విసుగుచెంది మార్పు కోసం బీజేపీకి అవకాశం ఇచ్చారని తెలిపారు. బీజేపీ విజయానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వం, హోం మంత్రి శ్రీ అమిత్ షా మార్గదర్శకం, పార్టీ అధ్యక్షుడు శ్రీ నితిన్ నబిన్ కృషి ప్రధాన కారణమని పేర్కొన్నారు.తెలంగాణలో కూడా ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనపై నిరాశ చెందారని, రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు స్పష్టమైన మద్దతు ఇస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ-యూఎస్ఏ అధ్యక్షుడు డాక్టర్ అడపా ప్రసాద్ మాట్లాడుతూ, "తెలంగాణలో వచ్చే దక్షిణ భారత బీజేపీ ప్రభుత్వం ఏర్పడే రాష్ట్రం అవుతుంది" అని అన్నారు. బీఆర్ఎస్ ,కాంగ్రెస్ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని, 2028లో ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్‌కు అవకాశం ఇస్తారని తెలిపారు. ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ-యూఎస్ఏ ప్రధాన కార్యదర్శి వాసుదేవ్ పటేల్ మాట్లాడుతూ, బీజేపీ క్షేత్రస్థాయిలో బలమైన అనుబంధం కలిగిన పార్టీ అని, రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ-యూఎస్ఏ తెలంగాణ చాప్టర్ కన్వీనర్ విలాస్ రెడ్డి జంబుల మాట్లాడుతూ మాధవి కొల్లి అమెరికా పర్యటన విశేషాలను వివరించారు. బీజేపీ సంవత్సరాలుగా ఎలా బలోపేతం అయిందో తెలియజేస్తూ, 2028లో తెలంగాణలో కూడా బీజేపీ విజయపథంలో ముందుకు సాగుతుందని అన్నారు. బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయాయని విమర్శించారు. ప్రముఖ వ్యాపారవేత్త గోవింద్ రాజ్ గారు ఇటీవల మలక్‌పేట్‌కు చెందిన కార్యకర్త కరుణాకర్ మృతికి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో కృష్ణారెడ్డి, సంతోష్ రెడ్డి, గుంజన్ మిశ్రా, అమిత్ పాండే, కృష్ణ మోహన్, ప్రసాద్, రాంరెడ్డి వేముల, రాజవర్ధన్ తదితర ప్రముఖులు, కమ్యూనిటీ నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# రాజాసింగ్ ను టార్గెట్ చేసిన సైబర్ నేరగాళ్లు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఖసెలబ్రిటీల నుండి సామాన్యుల వరకు చాలామందిని సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను లక్ష్యంగా చేసుకుని కుచ్చుటోపీ పెట్టేందుకు ప్రయత్నించారు. ప్రభుత్వ ఉన్నతాధికారిగా పరిచయం చేసుకుని ఒక గుర్తు తెలియని వ్యక్తి మోసానికి తెరలేపగా, అప్రమత్తమైన రాజాసింగ్ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఈ ఫేక్ కాల్ ఉదంతంపై ఆయన స్వయంగా ఒక వీడియోను విడుదల చేసి వివరాలు వెల్లడించారు.రాజాసింగ్ తెలిపిన వివరాల ప్రకారం... నిన్న సాయంత్రం ఆయనకు ఒక గుర్తు తెలియని నంబర్ నుంచి కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి తాను ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో అడిషనల్ సెక్రటరీ దిలీప్ కుమార్‌ని అంటూ పరిచయం చేసుకున్నాడు. "ప్రధాన మంత్రి వికసిత్ భారత్" పథకం కింద తెలంగాణలో ప్రతి నియోజకవర్గానికి రూ.3 కోట్లు మంజూరయ్యాయని, దీని ద్వారా నియోజకవర్గ యువతకు 50 శాతం సబ్సిడీతో రూ.10 లక్షల రుణాలు ఇస్తామని నమ్మబలికాడు. అన్నింటిలో ముందుండే మీరు ఈ స్కీమ్‌కు ఎందుకు అప్లై చేయలేదని ప్రశ్నిస్తూ.. ఇవాళ రాత్రిలోపే ఆధార్ కార్డ్ వివరాలు పంపాలని ఒత్తిడి చేశాడు.ఈ గడువు విధింపుతో అనుమానం వచ్చిన రాజాసింగ్... వెంటనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీఏకు ఫోన్ చేసి క్రాస్ చెక్ చేసుకున్నారు. ఆర్థిక శాఖలో దిలీప్ కుమార్ అనే అధికారి ఎవరూ లేరని, అసల

ు అలాంటి స్కీమే లేదని తేలడంతో అది ఫేక్ కాల్ అని నిర్ధారించుకున్నారు. నియోజకవర్గ ప్రగతి కోసమని ఆశపడి ప్రజాప్రతినిధులు ఇలాంటి మోసాల బారిన పడే ప్రమాదం ఉందని, రెండు తెలుగు రాష్ట్రాల ఎమ్మెల్యేలు అప్రమత్తంగా ఉండాలని రాజాసింగ్ హెచ్చరించారు. ఈ సైబర్ నేరగాడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

# నిబంధనలకు విరుద్ధంగా వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై పోలీసుల ఉక్కుపాదం

**రాజన్న సిరిసిల పెన్ పవర్:** జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై మంగళవారం రోజున ఉదయం పోలీసులు 15 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీల్లో అక్రమ వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై 06 కేసులు నమోదు చేసి రూ.1,39,65,000/- విలువ గల వివిధ డాక్యుమెంట్లు,1,77,000 విలువ గల బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఒక ప్రకటనలో తెలిపారు

జిల్లాలో అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించడం, అధిక వడ్డీలతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు తమకున్న ఉన్న అత్యవసర పరిస్థితి, తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవసరాలకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు,అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయవద్దని ఎస్పీ గారు కోరారు.ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం ఇవ్వొచ్చు అని,అలాగే స్థానిక పోలీసు వారికి పిర్యాదు చేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# వర్కింగ్ ఉమెన్ భద్రత సంరక్షణ ప్రభుత్వ బాధ్యత

**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళా వారోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెంబర్-12లో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ "సఖి నివాస్", వన్ స్టాప్ సెంటర్ "సఖి కేంద్రం"ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, చైల్డ్ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి,చైల్డ్ రైట్స్ కమిషన్ సభ్యులు బండి అపర్ణ, వందన గౌడ్ మరిపల్లి చందన, సరిత, ప్రేమ్ లత అగర్వాల్, ఉమెన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుంచి ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం హైదరాబాద్‌కు వచ్చే మహిళలకు సురక్షిత వసతి కల్పించేందుకు ప్రభుత్వం వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ హాస్టల్‌లో సుమారు 150 మంది మహిళలకు వసతి సౌకర్యం కల్పించామని తెలిపారు. చిన్న పిల్లలతో వచ్చే తల్లులు కూడా ఇక్కడే బస చేసే విధంగా ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

మహిళల భద్రత, గౌరవం, ఆత్మవిశ్వాసం, ఆర్థిక స్వావలంబన కోసం తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. మహిళలు ఎదుగుతుంటే కొందరు సహించలేక విమర్శలు చేస్తున్నారని, కానీ మహిళల శక్తి ముందు అలాంటి విమర్శలు నిలవవని అన్నారు. మహిళా అభ్యున్నతిని ఓర్చుకోలేని విపక్షాలకు మహిళలే తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు.

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఐదు లక్షల నుంచి పది లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాల పరిమితిని పెంచిందని తెలిపారు. మహిళా సంఘాలకు రైస్ మిల్లులు, పెట్రోల్ బంకులు, మహిళా సూపర్ మార్కెట్లు వంటి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఒకప్పుడు ఖర్చులకోసం కోసం ఇతరులను ఆశ్రయించే స్థితి నుంచి.. ఇంటి ఖర్చులు భరించే స్థాయికి, పిల్లల చదువు బాధ్యతలు చూసుకునే స్థాయికి, నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి మహిళలను తీసుకెళ్తున్నామని అన్నారు.

సంపద సృష్టించే శక్తిగా మహిళలను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. మహిళల ఆదాయం పెరిగితే కుటుంబం బలపడుతుందని, రాష్ట్రం సంపన్నమవుతుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో మహిళ ఎదగాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు.

మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ విద్యుత్ ప్లాంట్లను బుధవారం నాడు ప్రారంభించనున్నామని, మధిర నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభిస్తామని జూన్ 5న మహిళలకు ఆర్టీసీ బస్సులను సీఎం రేవంత్ రెడ్డి అందజేస్తారని మంత్రి సీతక్క వెల్లడించారు. మహిళా ఉన్నతే తెలంగాణ ప్రగతి అని, గ్రామ గ్రామాన మహిళలు సాధిస్తున్న విజయాలను సమాజానికి చాటి చెప్పాలని పిలుపునిచ్చా

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచంద్రరావు విమర్శలు..

**హైదరాబాద్ పెన్ పవర్:**
నగర సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచంద్రరావు విమర్శించారు. కూకట్‌పల్లిలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో పేదలను మోసం చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అదే తరహా మోసాలకు పాల్పడుతోందన్నారు. హైదరాబాద్‌లోని పేద ప్రజలకు ఈ రెండు పార్టీలు అన్యాయం చేశాయని విమర్శించారు. మజ్లిస్ పార్టీ ఒత్తిడితోనే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేశారని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తుగ్లక్ పాలన చేశారని, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి మహా తుగ్లక్ లా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. నగర డివిజన్ల ఏర్పాటుపై అధికారులకే స్పష్టత లేదన్నారు.

హైదరాబాద్ ప్రజలు తీవ్ర నీటి సమస్యను ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడంలో విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు మజ్లిస్ ముఖ్యమేగానీ, హైదరాబాద్ ప్రజలు ముఖ్యంకాదని విమర్శించారు. కాలుష్య నియంత్రణలో కూడా ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందన్నారు.

గత ప్రభుత్వం రియల్ ఎస్టేట్ పేరుతో జేబులు నింపుకుందని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందన్నారు. ఒక్క వర్షం పడితే నగరం మునిగిపోతున్న పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చగలిగేది బీజేపీ మాత్రమేనని పేర్కొంటూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతివ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మజ్లిస్, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. అవినీతి రహిత పాలనను బీజేపీ మాత్రమే అందించగలదని తెలిపారు.

# మహిళా సంఘాలకు కార్పొరేట్ స్థాయి బలం కోటీశ్వరుల దిశగా: సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు భారీ స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.



ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల కోసం నిర్మించనున్న 8 వేల ఇందిరా స్త్రీ శక్తి భవనాలకు సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మహిళల ఆర్థికాభివృద్ధి కోసం పలు కీలక నిర్ణయాలను ప్రకటించారు.

మహిళా సంఘాలు వ్యాపార రంగంలో మరింతగా రాణించేందుకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సంస్థల స్థాయిలో,ఇందిరా మహిళా శక్తి సూపర్ బజార్లు ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. తొలి విడతగా రాష్ట్రంలోని 119 నియోజకవర్గ కేంద్రాల్లో అవసరమైన స్థలాలను గుర్తించి మహిళా సంఘాలకు స్వల్ప అద్దె ప్రాతిపదికన 30 ఏళ్లపాటు లీజుకు ఇవ్వడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేస్తూ, సూపర్ బజార్ల కోసం అవసరమైన భూములను గుర్తించడంపై దృష్టి సారించాలని సీఎం పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రారంభ నిధులు అందిస్తుందని,మహిళలు కూడా భాగస్వామ్య పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహిస్తామని తెలిపారు.

మహిళలు ప్రస్తుతం పెద్ద ఎత్తున చైన్ సూపర్ మార్కెట్లలో కొనుగోళ్లు చేస్తున్న నేపథ్యంలో, నాణ్యమైన నిత్యావసర వస్తువులు లభించే విశ్వసనీయ గుర్తింపుగా మహిళా శక్తి బజార్లను తీర్చిదిద్దాలని సీఎం ఆకాంక్షించారు. దేశంలోనే అత్యుత్తమ సూపర్ బజార్లుగా ఇవి ఎదగాలని ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

ఇక ప్రతి మండలంలో స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు, సరుకు రవాణా కేంద్రాలు, భారీ గిడ్డంగులు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందుకు అవసరమైన స్థలాలు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా తీసుకుంటామని, బ్యాంకుల ద్వారా సున్నా వడ్డీ రుణాల అనుసంధానం కల్పిస్తామని స్పష్టం చేశారు.

కొంతమంది మిల్లర్లు, దళారులు ప్రభుత్వ వ్యవస్థను మోసం చేస్తున్నారని పేర్కొన్న సీఎం, మహిళలకు బాధ్యతలు అప్పగిస్తే జవాబుదారీతనం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్‌లో మండలాల వారీగా పెద్ద గిడ్డంగులు నిర్మించి ధాన్యాన్ని అక్కడే భద్రపరచే విధానం తీసుకురావాలని, మిల్లర్లు మహిళా సంఘాల నుంచే ధాన్యం సేకరించే వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని సీఎం అన్నారు. మహిళలను స్వశక్తిపై నిలబెట్టేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మహిళలకు అందించనున్న ఇందిరమ్మ చీరల నమూనాలను కూడా సీఎం ఈ సందర్భంగా విడుదల చేశారు.

2034 నాటికి రాష్ట్రంలోని కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న మహత్తర లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, మహిళలందరినీ సొంత సోదరీమణులుగా భావిస్తూ రాష్ట్ర మంత్రిమండలి పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# హమాలీల సంఖ్య పెంచి అన్ లోడింగ్ చేయాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:**
హమాలీల సంఖ్యను పెంచి ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలని, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సరిపడా సమకూర్చేలా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ,సేకరించిన ధాన్యం మిల్లులు,గోదాంలకు తరలించి అన్ లోడింగ్ వేగవంతం చేసి నిల్వ చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పురోగతి, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా,రవాణా,తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ మంగళవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ, మిల్లులో అన్ లోడింగ్ పై కలెక్టర్ ఆరా తీశారు. మిల్లుల వారీగా ఎంతవరకు ధాన్యం అన్ లోడింగ్ చేశారో వివరాలు అడిగి,హమాలీల సంఖ్య పెంచుకునేలా యజమానులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. లక్ష్యానికి మేరకు రోజూ వారీగా కొనుగోళ్ళ శాతం క్రమంగా పెరిగేలా చూడాలని ఆదేశించారు.

వర్షాలు పడే అవకాశం ఉన్న దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న బస్తాలను వెంటనే మిల్లులు, గోదాములకు తరలించేలా తక్షణ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. టార్పాలిన్స్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. గన్నీ బ్యాగులు, కొనుగోలు కేంద్రాల్లో చేస్తున్న ట్యాబ్ ఎంట్రీ, తదితర వివరాలు ఆరా తీశారు.

కొనుగోళ్ళు పూర్తయిన కేంద్రాల నుండి హమాలీలను అపరెల్ పార్క్ కు పంపించి, అన్ లోడింగ్ వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని, వాహనాలను ఇతర కేంద్రాలను తరలించాలని సూచించారు.

రోజూ వారీగా కొనుగోళ్ళ శాతం పెంచి, సాధ్యమైనంత త్వరగా కొనుగోళ్ళు సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు.తూకం వేసి ఉన్న ధాన్యం బస్తాలను తరలించేందుకు ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు

# గవర్నర్ ని కలిసిన కవిత

**హైదరాబాద్ పెన్ పవర్:** లోక్ భవన్లో గవర్నర్ శివప్రతాప్ శుక్లా ను తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత కలిసారు. వెలుగుమట్ల, కడ్లాపూర్, ట్రిపుల్ ఆర్ బాధితులతో కలిసారు. లవడం జరిగింది. వెలుగుమట్లలో ఇండ్లు కోల్పోయిన బాధితులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని, పరిగి మండలం కడ్లాపూర్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు జారీ చేసిన భూసేకరణ నోటీసులను రద్దు చేయాలని, ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్పు మరియు భూసేకరణ సమస్యలపై బాధితులతో కలిసి వినతిపత్రం అందజేశారు.

# ఎన్టీఆర్ విగ్రహ పనులు పరిశీలించిన మంత్రి తుమ్మల

**హైదరాబాద్ పెన్ పవర్:** అమీర్పేట్ మైత్రివనంలో యుగపురుషుడు, మాజీ ముఖ్యమంత్రి, మహానటుడు నందమూరి తారక రామ రావు విగ్రహ ప్రతిష్ట పనులను మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ పరిశీలించారు..గత జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా ప్రజల కోరిక మేరకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అయిన ఎన్టీఆర్ గారి 103వ జయంతి సందర్భంగా ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న విగ్రహ నిర్మాణ పనులు మరియు సభ ఏర్పాట్లను నేడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు, ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ కలిసి పరిశీలించారు.. తరువాత మంత్రి తుమ్మల నాగేశ్వరావు రావు కి ఎన్టీఆర్ గారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే అందజేశారు.. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,ఎన్టీఆర్ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు..

# భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తాం

**ఎల్బీనగర్: పెన్ పవర్:** కోహెడలో చేపట్టబోయె ఫ్రూట్ మార్కెట్ ను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి,ఎమ్మెల్యే తో కలిసి పర్యటించారు. వచ్చే నెల 3 తారీకు రోజున సీఎంచేతుల మీదుగా ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ శంకుస్థాపన జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 239 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్,సబ్ రిజిస్టర్ ,ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం కలెక్టర్ హామీ ఇచ్చారు. రాజకీయ పార్టీల నాయకుల మాటలు విని ఇబ్బందులు పడవద్దని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సూచించరు. ఇందులో కొంతమంది రైతులు తమ స్థలాలు కోల్పోతున్నారని ఆందోళన దిగిన రైతులకు కలెక్టర్ విషయం తెలిసిందని వారందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. మూడో తారీకు జరిగే శంకుస్థాపనలో జిల్లాల నుండి రైతులు తరలి వస్తారని తెలిపారు.

# శంషాబాద్ ఎయిర్ పోర్టు లో ఎబోలా స్కానింగ్ ఏర్పాట్లు

**హైదరాబాద్ పెన్ పవర్:** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎబోలా వ్యాధి స్కానింగ్ ఏర్పాట్లు చేసారు. ఆఫ్రికా నుంచి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు వస్తున్న ప్రయాణికులను స్కాన్ చేసి వ్యాధిని ఎయిర్పోర్ట్ అధికారులు గుర్తిస్తున్నారు. ఎబోల వ్యాధి నిర్ధారణ అయితే క్వారంటైన్ కు పంపిస్తున్నారు. ఆఫ్రికా దేశంలో విస్తరిస్తున్న యబోలా కారణంగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో వివిధ దేశాల నుంచి శంషాబాద్ కు వచ్చే ప్రయాణికులకు ఎబోలా స్క్రీనింగ్ చేస్తున్నారు,

# మిస్, మిసెస్ స్ట్రాంగ్ విజేతలు వీరే

**హైదరాబాద్ పెన్ పవర్:** మిస్, మిసెస్ స్ట్రాంగ్, బ్యూటిఫుల్ ఇండియా సీజన్ 2 విజేతల మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సీజన్ గ్రాండ్ ఫినాలే ఇటీవల కొంపల్లిలో నిర్వహించగా హైదరాబాద్, బెంగళూరు, పుణె నగరాల నుంచి పోటీ దారులు పాల్గొని తమ ప్రతిభ, ఆత్మవిశ్వాసం, అందం. వ్యక్తిత్వం, ధైర్యాన్ని ప్రదర్శించారు. అందులో విజేతలను కుందన్బాగ్లోని ప్రణిత మేకప్ స్టూడియోలో ప్రకటించారు. ఫినాలే విజేతలుగా మిస్ కేటగిరీలో విజేత కె.శ్రీలహరి, ఫస్ట్ రన్నరప్ సి. ప్రియాంక సెకండ్ రన్నరప్ దివ్యశ్రీ పెండ్యాల నిలిచారు. మిసెస్ కేటగిరీలో విజేత స్నేహ తుమ్మూర్, ఫస్ట్ రన్నరప్ పూనమ్ పాండే, సెకండ్ రన్నరప్ డా. సంధ్య ప్రియ దర్శి మిసెస్ ఎలైట్ కేటగిరీలో విజేత ఎస్వీ ప్రియదర్శిని, ఫస్ట్ రన్నరప్ కె.ఆశా జ్యోతి, సెకండ్ రన్నరప్ బి. ఆర్తి కుమార్, మిసెస్ టైమ్స్ కేటగిరీలో విజేత డా.పద్మజా అడిరెడ్డి, ఫస్ట్ రన్నరప్ జి.రామలక్ష్మి, సెకండ్ రన్నరప్ శారద యేగుర్ల గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విజేతలు తమ విజయ ప్రయాణం, ఎదుర్కొన్న సవాళ్లు, ఈ వేదిక తమ జీవితాల్లో తీసుకొచ్చిన మార్పులను పంచుకున్నారు. మహిళల సాధికా రత, సంస్కృతి, సామాజిక బాధ్యతలకు ప్రతీకగా గ్రాండ్ ఫినాలే జరిగిందని పేర్కొన్నారు. ఆనంతరం సంస్థ వ్యవస్థాపకురాలు కిరణ్మయి అలివే లుతో కలిసి హ్యాండ్లూమ్ వాక్ నిర్వహించారు.

# భూదాన్ భూముల వ్యవహారంలో కీలక మలుపు

**భూదాన్ భూముల కేస్ లో తెర మీదకు నౌ హీరా షేక్ పేరు**

**హైదరాబాద్: పెన్ పవర్:** భూదాన్ భూముల వ్యవహారం కీలక మలుపు తిరిగింది. భూదాన్ భూముల కేస్ లో తెర మీదకు నౌ హీరా షేక్ పేరు బయటికి వచ్చింది.

నిషేధిత భూములను ఆక్రమంగా హీరా గ్రూప్ నౌ హీరా షేక్ అనుచరులకు రిజిస్ట్రేషన్ చేసినందుకే ఐఏఎస్ అమోయ్ కుమార్ ఈడీ విచారణ చేసింది. సోమవారం నాడు దాదాపు 9 గంటల పాటు అమోయ్ కుమార్ ను ఈడీ విచారించింది. మరోవైపు, నౌ హీరా షేక్ కు సంబంధించి కొన్ని ఆస్తులను ఇప్పటికే ఈడీ అటాచ్ చేసింది. అవి అటాచ్ లో ఉన్నాయి అని తెలిసినా విక్రయించేందుకు అనుమతులు జారీ చేశారని కూడా అమోయ్ కుమార్ పై ఆరోపణలు వున్నాయి. వాటి గురించి సైతం అమోయి కమార్ ను ఈడీ ప్రశ్నించినట్లు సమాచారం. రంగారెడ్డి కలెక్టర్ గా ఉన్న సమయంలో ఈ అనుమతులు జారీ చేసినట్టు గుర్తించారు. భూదాన్ భూముల వ్యవహారంలోను నౌ హీరా గ్రూప్ వారికి నిషేధిత భూములు కట్టబెట్టినట్టు అమోయి కమార్ పై ఆరోపణలు వున్నాయి.

# కరీంనగర్ పిఎంజె దోపిడీ కేసు పోలీస్ కస్టడీ కి ప్రధాన నిందితుడు




**కరీంనగర్: పెన్ పవర్:** పీఎంజే దోపిడీ కేసులో కీలక నిందితుడైన కరీంనగర్ పోలీసులు నేడు కస్టడీలోకి తీసుకొని ఉన్నట్లు సమాచారం విహారలోని పురుష్య జైల్లో ఉన్న అతనిపై పిటి వారెంట్ అమలుకు అనుమతులు లభించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే అతడి గ్యాంగ్ కు చెందిన ముగ్గురు అరెస్ట్ అయ్యారు స్టోరీలో వాడిన పిస్టల్ బంగారు ఆభరణాలు తరలించిన కారణం గుర్తించేందుకు బీహార్ మహారాష్ట్ర పశ్చిమబెంగాల్ ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

# నిధుల వేటలో హెచ్ఎండీఏ

**హైదరాబాద్, మే 26 పెన్ పవర్:** హైదరాబాద్ మహానగరంలో చేపట్టబోయే ప్రతిష్టాత్మక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధుల కొరత రాకుండా చూసేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతితో వివిధ విదేశీ బ్యాంకుల నుంచి రుణాలు సేకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ముఖ్యంగా చైనా డెవలప్‌మెంట్ బ్యాంక్, ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంక్, అలాగే ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ వంటి ఆర్థిక సంస్థలతో సంప్రదింపులు జరుపుతోంది. ఈ ప్రక్రియలో భాగంగా హెచ్ఎండీఏ సీఈఓ రవీందర్ నేతృత్వంలోని ఒక ఉన్నత స్థాయి బృందం చైనాలో పర్యటించనుంది. అక్కడ జరుగుతున్న మౌలిక ప్రాజెక్టులను పరిశీలించడంతో పాటు బ్యాంక్ అధికారులతో ఈ బృందం ప్రత్యేకంగా సమావేశం కానుంది. మహానగర పరిధిలో సుమారు రూ. 30,000 కోట్ల వ్యయంతో పలు కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. వీటిలో కొన్నింటికి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. ప్రధాన ప్రాజెక్టులలో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, ఉత్తర తెలంగాణ వైపు ఎలివేటెడ్ కారిడార్లు, ఔటర్ రింగ్ రోడ్డు రావిర్యాల నుండి ఆమన్ గల్ వరకు 'ఫ్యూచర్' సిటీని అనుసంధానిస్తూ నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి, బుద్వేల్ నుంచి మరో రేడియల్ రోడ్డు, ఈసీఐఎల్ నుంచి శీలా లేఅవుట్ వరకు ఎలివేటెడ్ కారిడార్-3 ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్టులన్నింటికీ సకాలంలో నిధులు సేకరించేందుకు గాను ఇప్పటికే సీడీబీ (, బ్యాంక్ ఆఫ్ చైనా వంటి సంస్థలతో ప్రాథమిక చర్చలు జరిపినట్లు తెలుస్తోందిసాధారణంగా దేశీయ బ్యాంకుల ద్వారా తీసుకునే రుణాలపై వడ్డీ రేట్లు 10 శాతానికి పైగానే ఉంటాయి. కానీ, ఏఐఐబీ (AIIB) వంటి అంతర్జాతీయ రుణ సంస్థల్లో కేవలం 4 శాతం వరకే వడ్డీ ఉండటంతో పాటు, రుణం తిరిగి చెల్లించడానికి ఎక్కువ కాలపరిమితి లభిస్తుంది. ఈ ప్రయోజనాల వల్లే హెచ్ఎండీఏ విదేశీ రుణాల కోసం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. గతంలో చైనా బ్యాంకుల నుంచి రుణాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపినప్పటికీ ఆ ఫైల్ ముందుకు సాగలేదు. అయితే ప్రస్తుతం వరల్డ్ బ్యాంక్, ఏడీబీ, ఏఐఐబీ వంటి మల్టీ లాటరల్ బ్యాంకుల వైపు హెచ్ఎండీఏ మొగ్గు చూపుతోంది. ఏఐఐబీ బ్యాంక్ చైనాకు చెందినదే అయినప్పటికీ, అందులో దాదాపు 100 దేశాలకు సభ్యత్వం ఉన్నందున.. ఈసారి కేంద్ర ప్రభుత్వం నుండి సులువుగా అనుమతులు (పచ్చజెండా) లభించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

## హైదరాబాద్‌పై కేటీఆర్ వ్యూహాత్మక గాలం

**హైదరాబాద్, మే 26 పెన్ పవర్:** తెలంగాణలో అధికారాన్ని కోల్పోయిన తర్వాత గులాబీ పార్టీ తన తదుపరి ప్రధాన లక్ష్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై గురిపెట్టింది. కూకట్‌పల్లిలో జరిగిన పార్టీ శ్రేణుల విస్తృత స్థాయి సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు, ప్రకటించిన హామీలు పూర్తిగా గ్రేటర్ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా సాగాయి. గత ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు తమకు అందించిన తిరుగులేని మద్దతును కాపాడుకుంటూనే, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం ద్వారా నగరంలో పట్టు బిగించాలని బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. హైదరాబాద్ నగర అభివృద్ధిలో మౌలిక వసతుల కల్పన అత్యంత కీలకం. గత బీఆర్ఎస్ పాలనలో నగరానికి 24 గంటల నిరంతర విద్యుత్ అందించామని గుర్తుచేసిన కేటీఆర్, రాబోయే రోజుల్లో తాము మళ్లీ అధికారంలోకి వస్తే నగరంలోని ప్రతి ఇంటికి 24 గంటల పాటు నిరంతర తాగునీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. మిషన్ భగీరథ ద్వారా ఇప్పటికే ఇంటింటికీ పైప్‌లైన్ కనెక్షన్లు ఇచ్చామని, 24 గంటల నీటి సరఫరా బాధ్యతను స్వయంగా తానే భుజాన వేసుకుంటానని ప్రకటించడం ద్వారా నగర ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన నాటి కరెంటు కోతలు, నీటి కొరతలను ప్రజలకు గుర్తు చేస్తూ నాటికీ, నేటికీ ఉన్న వ్యత్యాసాన్ని విశ్లేషించారు. గడిచిన రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ నగరానికి ఒక్క రూపాయి కూడా అదనంగా ఖర్చు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసమర్థ ప్రభుత్వంగా అభివర్ణిస్తూ తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన ఫ్లైఓవర్లు, టిమ్స్ ఆసుపత్రుల రిబ్బన్లు కట్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్తున్నారని ఆరోపించారు. గడిచిన రెండున్నర సంవత్సరాలలో హైదరాబాద్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదన్నారు. ఒకవేళ ఒక్క ఇల్లయినా నిర్మించినట్లునిరూపిస్తే నేను రాజకీయ సన్యాసం చేస్తానని కేటీఆర్ సవాల్ విసిరారు. మహిళలకు 2500 రూపాయల సాయం, పెన్షన్ల పెంపు వంటి అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ ప్రతి వర్గాన్ని మోసం చేసిందని, అందుకే అవగాహన ఉన్న హైదరాబాద్ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటి రియల్ ఎస్టేట్ రంగం కాంగ్రెస్ పాలన వల్ల పూర్తిగా దెబ్బతిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల ఉపాధి కోల్పోయిన లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు, సెంట్రింగ్ కార్మికులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే ఈ కార్మికుల కోసం ప్రత్యేక బీమా సౌకర్యంతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని ప్రకటించడం ద్వారా నగరంలోని వలస, కార్మిక ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకునే వ్యూహాన్ని అమలు చేశారు. గత పదేళ్లలో అభివృద్ధిపైనే పూర్తి ఫోకస్ పెట్టామని, ఈసారి అధికారంలోకి వస్తే కష్టపడిన కార్యకర్తలకు, నేతలకు పూర్తి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు

# వాహన్ తిప్పలు.. దళారుల రాజ్యం

**హైదరాబాద్, మే 26, పెన్ పవర్:**
'రవాణా శాఖ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా డిజిటల్ సేవలను సులభతరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్రీకృత 'వాహన్' పోర్టల్ వాహనదారులకు తీవ్ర ఇబ్బందులుతెచ్చిపెడుతోంది. సాంకేతిక సమస్యల కారణంగా ఆన్‌లైన్ సేవలు సకాలంలో అందకపోవడంతో సామాన్యులు విసిగిపోతున్నారు. ఇదే తరుణాన్ని ఆసరాగా చేసుకుని దళారులు (ఏజెంట్లు) వేలల్లో డబ్బులుతీసుకుంటూ సామాన్యులను దోచుకుంటున్నారు. లర్నింగ్ లైసెన్స్ (రూ=), డ్రైవింగ్ లైసెన్స్ పునరుద్ధరణ (రెక్టిఫికేషన్/రిన్యూవల్), చిరునామా మార్పు, డూప్లికేట్ లైసెన్స్ వంటి విభిన్న రకాల సేవలకోసం దేశవ్యాప్తంగా ఒకే విధానం ఉండేలా ఈ పోర్టల్‌ను రూపొందించారు. రాష్ట్ర రవాణా శాఖ ఇటీవల ఈ విధానంలోకి మారినప్పటికీ, అప్పటి నుంచి సాంకేతిక లోపాలు నిత్యకృత్యంగా మారాయి. గతంలోనిమిషాల్లో పూర్తయ్యే డ్రైవింగ్ టెస్ట్ స్లాట్ బుకింగ్ ప్రక్రియ, ఇప్పుడు అరగంట దాటినా కావడం లేదు. ఎల్ఎల్ఆర్ దరఖాస్తుకు మొబైల్ నంబర్ ఆథెంటికేషన్ కావడం లేదు. సరైన సైజులో ఫోటోలు, సంతకం,ఇతర ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేసినప్పటికీ వెబ్‌సైట్‌లో లోపాలు తలెత్తుతున్నాయి. సొంతంగా ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు ప్రయత్నిస్తే వెబ్‌సైట్ పనిచేయకపోవడం, అదే రవాణా కార్యాలయాల్లోనిఏజెంట్లను ఆశ్రయిస్తే వెంటనే స్లాట్ బుకింగ్ అయిపోతుండటం గమనార్హం. వెబ్‌సైట్‌లో ప్రతి సేవకు ఒక నిర్దిష్టమైన ప్రభుత్వ రుసుము ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం దళారులు చెప్పిందే వేదంగా

మారుతోంది. ఆన్‌లైన్ ఫీజుతో సంబంధం లేకుండా ఒక్కో సేవకు ఒక్కో రకమైన ధర నిర్ణయించి వాహనదారుల నుంచి వేల రూపాయలను వసూలు చేస్తున్నారు. "నా కుమారుడికి లైసెన్స్ కోసం సొంతంగాఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేయడానికి ఎంత ప్రయత్నించినా కాలేదు. కానీ స్థానిక ఆర్టీఓ ఆఫీసులో ఒక ఏజెంట్‌ను సంప్రదించగానే వెంటనే స్లాట్ బుక్ అయింది. ఇందుకోసం అతనికి రూ. 3 వేలు ఇవ్వాల్సిచ్చింది. రవాణా శాఖ ఆఫీసుల చుట్టూ తిరగకుండా సొంతంగా చేసుకోవచ్చని చెబుతున్నా, ఆచరణలో మాత్రం దళారులను ఆశ్రయించనిదే పని కావడం లేదు అని"ఆసిఫ్ నగర్‌కు చెందిన ఒకవాహనదారుడు ఆవేదన వ్యక్తం చేశారు. పోర్టల్‌లో ఎలాంటి సమస్యలు లేవని రవాణా శాఖ అధికారులు పైకి చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయి పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. జాతీయ సంస్థ'ఎన్ఐసీ' (NIC) నుంచి అవసరమైన టెక్నికల్ సపోర్ట్ తీసుకుంటున్నామని, 'వాహన్' పోర్టల్‌లో మరిన్ని కొత్త మాడ్యూళ్లను దశలవారీగా ప్రవేశపెడతామని అధికారులు పేర్కొంటున్నా

### ఇబ్రహీంపట్నం కూలింగ్ కెనాల్ వద్ద తప్పిన పెను ప్రమాదం

# - డివైడర్ ఎక్కిన సితార బస్సు

**ఇబ్రహీంపట్నం,మే, 26 పెన్ పవర్:** ఇబ్రహీంపట్నం కూలింగ్ కెనాల్ వంతెన వద్ద విజయవాడ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి డివైడర్ ఎక్కడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సులో ఉన్న 38 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.ఖాా 39 ుఖ 3741 నంబర్ గల సితార ట్రావెల్స్ బస్సు విజయవాడ వైపు వెళ్తుండగా ఇబ్రహీంపట్నం కూలింగ్ కెనాల్ వంతెన వద్ద అదుపుతప్పింది. ఒక్కసారిగా బస్సు డివైడర్‌ను ఢీకొట్టి దానిపైనే నిలిచిపోయింది. బస్సు ముందు భాగం వంతెన అంచున వేలాడుతూ ప్రమాదకరంగా ఆగిపోయింది. 38 మందికి తప్పిన ముప్పు: ప్రమాద సమయంలో బస్సులో 38 మంది ప్రయాణికులు ఉన్నారు. డ్రైవర్ చాకచక్యంతో పాటు డివైడర్ అడ్డుగా ఉండటంతో బస్సు కెనాల్‌లో పడకుండా ఆగిపోయింది. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాలేదని సమాచారం.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# డీకే అరుణకు పార్టీ పగ్గాలు..



**మహబూబ్ నగర్, మే 26, పెన్ పవర్:** తెలంగాణాలో అధికారంలోకి రావాలని బీజేపీ భావిస్తోంది. 2028 ఎన్నికల్లో గెలిచి తీరాలని పట్టుదలగా ఉంది దాంతో సామాజిక రాజకీయ వ్యూహాలను అమలు చేస్తోంది. రెడ్డి జనాభా అధికంగా ఉన్న తెలంగాణా రాజకీయంగా వారి ప్రబ ంటున్నారు. దీంతో భారీ మార్పులకే బీజేపీ శ్రీకారం చుడుతోంది అని అంటున్నారు కేంద్ర మంత్రివర్గంలో తెలంగాణా నుంచి ఇద్దరు మంత్రులు ఉన్నారు. వారిలో ఒకరు బండి సంజయ్, ఆయన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా పనిచేస్తున్నారు. మరొకరు కేబినెట్ ర్యాంక్ మంత్రిగా ఉన్నారు. ఆయనే కిషన్ రెడ్డి. అయితే ఇందులో బండిని తప్పిస్తారు అన్న ప్రచారం అయితే ఊపందుకుంది. ఆయన ప్లేస్ లో కొత్తగా ఒకరిని తీసుకోవాలని చూస్తున్నారు. నిజామాబాద్ కి చెందిన ధర్మపురి అరవింద్ కి కేంద్ర మంత్రిగా చాన్స్ దక్కుతుందని అంటున్నారు. బండి సామాజిక వర్గానికి చెందిన వారితోనే ఆ పోస్టుని భర్తీ చేయడం ద్వారా ఆ సామాజిక వర్గానికి న్యాయం చేసినట్లు అవుతుందని లెక్క వేస్తున్నారుట. ఇక బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరి ఒకసారి ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి మరోసారి మల్కాజ్ గిరీ నుంచి ఏకంగా ఎంపీగా గెలిచిన ఈటెలకు తెలంగాణా రాజకీయాల్లో పాతికేళ్ళకు పైగా అనుభవం ఉంది. కేసీఆర్ మంత్రివర్గంలో ఆయన కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహించారు. అలాంటి ఆయనకు బీజేపీలో అయితే పెద్దగా పదవులు దక్కింది లేదు. రాష్ట్ర పగ్గాలు ఇస్తారనుకుంటే అదీ లేదు. దాంతో ఆయన వర్గం ఒకింత అసంతృప్తిగా ఉందని అంటున్నారు. దాంతో ఈటెలకు మంత్రి పదవి ఇస్తారు అని అంటున్నారు. త ద్వారా బీజేపీలోకి వచ్చిన వారికి పార్టీ సమాదరిస్తుంది అన్న సందేశాన్ని పంపిస్తారు అని అంటున్నారు. ఇక కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి విషయంలో కూడా కీలక నిర్ణయం తీసుకోబోతున్నారు అని అంటున్నారు. ఆయన శాఖను మారుస్తారు అని అంటున్నారు. కేబినెట్ ర్యాంక్ తో ఆయనకు మరో ముఖ్య శాఖను అప్పగిస్తారు అని అంటున్నారు ఇక కేంద్ర మంత్రి పదవి కోసం పోటీ పడుతున్న మహబూబ్ నగర్ ఎంపీ సీనియర్ నాయకురాలు అయిన డీకే అరుణకు కూడా సమ ప్రాధాన్యత ఇస్తారని అంటున్నారు. ఆమెని తెలంగాణా బీజేపీ ప్రెసిడెంట్ గా తీసుకుంటారు అని అంటున్నారు. తద్వారా ఆమె దూకుడు రాజకీయంతో పార్టీని మరింతగా బలోపేతం చేసుకోవచ్చు అన్నది కమలనాధుల ఆలోచనగా చెబుతున్నారు ఇక డీకే అరుణ చూస్తే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వారు. రేవంత్ రెడ్డి సొంత జిల్లాకు చెందిన ఆమె ఢీ అంటే ఢీ అంటూ రేవంత్ రెడ్డితో ఇప్పటికే పోటీ పడుతున్నారు. ఆమెకు కనుక కీలకమైన తెలంగాణా బీజేపీ అధ్యక్ష పీఠం అప్పగిస్తే పార్టీ పరుగులు తీస్తుందని రేవంత్ రెడ్డి కి సరైన ప్రత్యర్థిని ఎంపిక చేసినట్లు అవుతుందని బలమైన రెడ్డి సామాజిక వర్గాన్ని కూడా తమ వైపునకు తిప్పుకున్నట్లు అవుతుందని అంటున్నారు. మొత్తానికి తెలంగాణాలో బీజేపీ ప్రక్షాళనకు కేంద్ర పెద్దలు నిర్ణయించారు అని అంటున్నారు ఈ మేరకు రాష్ట్ర పార్టీ నేతలను పిలిపించుకుని మరీ చర్చిస్తున్నారు అని అంటున్నారు.

# జీడిమెట్లలో రియల్ బూమ్

**హైదరాబాద్, మే 26 పెన్ పవర్:**
హైదరాబాద్ మహనగరంలో జీడిమెట్ల పేరు వింటే వెంటనే గుర్తొచ్చేది అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతం. ప్రత్యక్షంగా వేలాది మందికి, పరోక్షంగా లక్షలాది మందికి జీవనాధారం. ఇక్కడ పరిశ్రమల్లో పని చేసేందుకు తెలుగు రాష్ట్రాలతో పోటీగా బిహార్, మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాల కార్మికులు వలస వచ్చి ఇక్కడే స్థిరపడ్డారు. ఓసారి ఈ కాలనీపై ఓ లుక్కేయండి... భారీ పరిశ్రమల మధ్యలో దాగున్న జీడిమెట్ల కాలనీలకు వెళితే ప్రశాంతమైన పల్లెటూరికి వచ్చామా అనేలా ఆహ్లాదకరమైన అనుభూతి కలుగుతుంది. ఇక్కడ కాలనీల చుట్టూ పరిశ్రమల పొగ, కలుషితమైన నీరు.. ఇదంతా ఒకప్పటి మాట. ఇప్పుడు జీడిమెట్ల అంటేహైదరాబాద్ రియల్ రంగంలో మెరుపు వేగంతో దూసుకుపోతున్న కీలక ప్రాంతం. అందుకే గతంలో వద్దు బాబోయ్ మాకు జీడిమెట్ల జాగా అన్నవాళ్లు.. ఇప్పుడు కొనగలమా ఇక్కడ జాగా అంటూ నోరెళ్లబెడుతున్నారు. ఇక్కడ సొంతిల్లు 10 లక్షల నుండి ఇప్పుడు కోటిన్నరకు పైగా చేరుకుంది. ఇక్కడ అపార్ట్మెంట్ కల్చర్ ఊహించని స్థాయిలో పెరిగిపోయింది. సొంత ఇల్లు కంటే ఫ్లాట్లు కట్టి అమ్మేస్తున్నారు. కాలుష్యం గతంతో పోల్చితే బాగా తగ్గింది. తాగునీటి సమస్యకు విముక్తి కలిగింది. మంజీరా వాటర్ ప్రతీ ఇంటికీ చేరుతోంది. అపార్ట్మెంట్ లో డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ కొనాలంటే జీడిమెట్ల కాలనీలలో ఇప్పుడు 50 లక్షల నుండి 60 లక్షల మధ్య ధర పలుకుతోంది. హైదరాబాద్ లో ప్రైమ్ ఏరియా కూకట్ పల్లికి కూతవేటు దూరంలో ఉన్న జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో, పరిశ్రమలు దాటుకుని లోపల కాలనీలలోకి వెళితే భాగ్యనగరంలో ఓ కొత్త ప్రపంచాన్ని చూసినట్లుటుంది. గత పదేళ్ల కాలంలో జీడిమెట్ల కాలనీలు అత్యంత వేగంగా

అభివృద్ధి చెందాయి. ముఖ్యంగా దశాబ్దాల నుండి వెంటాడుతున్న త్రాగునీరు, పారిశుధ్యం, కాలుష్యం వంటి సమస్యలకు పరిష్కారం లభించింది. ఈ ప్రభావంతో రియల్ ధరలు విపరీతంగా పెరిగాయి. గజం 20వేల నుండి ఏకంగా 75 వేలు, కొన్నిచోట్ల లక్షకు పైగా ధర పలుకుతోంది.
అంటే ఓ 10 గజాలు జాగా కొనాలంటే ఇప్పుడు 75 లక్షలకు పైమాటే. తాజాగా ధరలు ఏ మాత్రం తగ్గలేదు కానీ హైదరా బాద్ వ్యాప్తంగా రియల్ రంగం మందకొడిగా ఉండటంతో కొనుగోళ్లు, అమ్మకాలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. నిర్మాణ వ్యయం కూడా ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగిపోయింది. ఇళ్లు కట్టాలంటే ఒకప్పటి లెక్కలు పూర్తిగా మారిపోయాయి. ధరలు అమాంతం పెరగడంతో ఆ

ప్రభావం కొనుగోళ్లు , అమ్మకాలు ఉపాధి అవకాశాలపై స్పష్టంగా కనిపిస్తుంది. బయట నుండి చూస్తున్నవారికి జీడిమెట్ల అంటే విపరీతమైన వాయుకాలుష్యం, భూగర్భ జలాలు పూర్తిగా కలుషితం, అక్కడ ఉండలేమనే అభిప్రాయం ఉంటుంది. కానీ జీడిమెట్ల కాలనీలకు వస్తే ఇక్కడ పూర్తిగా రివర్స్ లో ఇక్కడ ప్రశాంతమైన వాతావారణం కనిపిస్తుంది. పచ్చటి చెట్ల మధ్యలో ఇళ్లు, వాహనాల రద్దీ, ధ్వని కాలుష్యం ఇవేవీ కనిపించవు, వినిపించవు. అచ్చమైన పల్లెటూరి వాతావరణం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తుంది. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, ఉపాధి కూలీలు, వారిని నమ్ముకుని నడుస్తున్న కిరాణ వ్యాపారాలు, చిన్న చిన్న హోటల్స్ ఇలా జీడిమెట్ల కాలనీలు హైదరాబాద్ మహానగరం మధ్యలో ఉన్న ఆహ్లాదకర ప్రాంతాలుగా చెప్పవచ్చు. హైదరాబాద్ మహానగరంలో ఓ ప్రాంతం నుండి మరో ప్రాంతానికి కనెక్టివిటీ ఖచ్చితంగా ఉంటుంది. కానీ ఈ విషయంలో జీడిమెట్ల కాలనీలలో వింత పరిస్థితి కనిపిస్తుంది. పారిశ్రామిక వాడమీదుగా జీడిమెట్ల కాలనీలలోకి ఎంటర్ అయ్యామంటే , అక్కడితో కాలనీ ఎండ్ వరకూ వెళ్లి, మళ్లీ వెళ్లిన దారిలోనే తిరిగి వెనక్కు రావాల్సిందే. మరో మార్గం ద్వారా వేరే ప్రాంతానికి వెళ్లడం జీడిమెట్ల కాలనీలలో అసాధ్యం. సింగిల్ ఎంట్రీ జీడిమెట్ల కాలనీలకు మరో ప్రత్యేకతగా చెప్పవచ్చు. జీడిమెట్ల కాలనీలలో ఇటీవల కాలంలో ఇంటి అద్దెలు భారీగా పెరిగాయి. సింగిల్ బెడ్ రూమ్ ఇంటి అద్దె 10వేలకు చేరుకుంది. డబుల్ బెడ్ రూమ్ అయితే 15 నుండి 18వేల మధ్య నడుస్తోంది. అపార్ట్మెంట్ లో ఫ్లాట్
అయితే 50లక్షలకు పైమాటే. ఇలా భారీ పరిశ్రమల చాటున దాగిన జీడిమెట్ల హైదరాబాద్ రియల్ రంగంలో సైలెంట్ గా దూసుకుపోతోంది.

# తెలంగాణలో రేషన్ కార్డుల ఏరివేత

హైదరాబాద్, మే 26 **పెన్ పవర్:**
తెలంగాణలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి తెల్ల రేషన్ కార్డులు పొందిన ప్రభుత్వ, భారీగా వేతనాలు పొందే సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల కార్డులను పౌరసరఫరాల శాఖ రద్దు చేస్తోంది. రూ. 6 లక్షల కంటే ఎక్కువవార్షిక ఆదాయం ఉండి ఐటీ రిటర్న్ దాఖలు చేసేవారిని, పరిమితికి మించి భూమి ఉన్నవారిని అనర్హులుగా గుర్తిస్తున్నారు. అయితే బ్యాంకు రుణాల కోసం తప్పుడు ఆదాయం చూపిన నిజమైన అర్హులకు అన్యాయం జరగకుండా అధికారులు క్షేత్రస్థాయి విచారణ జరుపుతున్నారు. తెలంగాణలో నిరుపేదలకు అందాల్సిన తెల్ల రేషన్ కార్డులను దుర్వినియోగం చేస్తున్న అనర్హులపై పౌరసరఫరాల శాఖ ఉక్కుపాదం మోపుతోంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తప్పుడు సమాచారంతో కార్డులు పొంది ఇన్నాళ్లూ దర్జాగా రేషన్ బియ్యాన్ని, ఇతర ప్రభుత్వ సదుపాయాలను అనుభవిస్తున్న వారి ఏరివేత ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఈ తనిఖీల్లో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగుచూశాయి. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న కొందరితో పాటు, నెలకు రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షల వరకు భారీ వేతనాలు తీసుకునే సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల పేరిట కూడా తెల్ల రేషన్ కార్డులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఉమ్మడి కుటుంబం నుంచి విడిపోయి ప్రత్యేకంగా కొత్త కార్డులు మంజూరు చేయించుకున్న వారిలో
ఈ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అధికంగా ఉన్నారు. ఇన్నాళ్లూ వీరంతా తమ తల్లిదండ్రుల రేషన్‌కార్డుల్లో సభ్యులుగా కొనసాగడం వల్ల వీరి అసలు వివరాలు, ఆదాయం బహిర్గతం కాలేదు. ప్రస్తుతం డేటా విశ్లేషణ ద్వారా వీరి గుట్టు రట్టవడంతో అలాంటి వారి కార్డులను అధికారులు తొలగిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన తాజా నిబంధనల ప్రకారం.. లబ్ధిదారుల వార్షిక ఆదాయం రూ. 6 లక్షల కంటే ఎక్కువగా ఉండి,ఆదాయ పన్ను చెల్లిస్తున్న వారి కార్డులను తక్షణమే రద్దు చేస్తున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో 3.20 ఎకరాల కంటే ఎక్కువ తరి భూమి లేదా 7.20 ఎకరాల కంటే ఎక్కువ కుష్కి భూమి ఉన్న వారి రేషన్ కార్డులను కూడా ఏరివేస్తున్నారు. ప్రభుత్వ విచారణతో ఇన్నాళ్లూ లబ్ధి పొందిన అనర్హులైన కార్డుదారుల్లో ప్రస్తుతం తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అనర్హుల ఏరివేత ప్రక్రియలో నిజమైన పేదలకు,అర్హులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం పంపిన లబ్ధిదారుల ప్రాథమిక జాబితాలో సాంకేతిక పొరపాట్ల వల్ల కొందరు అర్హుల పేర్లు కూడా నమోదయ్యాయి. వార్షిక ఆదాయం రూ. 6 లక్షలుగా తప్పుగా చూపిస్తున్న వారి వివరాలను అధికారులు క్షేత్రస్థాయిలో పునఃపరిశీలిస్తున్నారు. మరికొందరు లబ్ధిదారులు బ్యాంకుల నుంచి వ్యాపార, వ్యక్తిగత రుణాలు పొందటంకోసం ఐటీ రిటర్న్‌లో లేని ఆదాయాన్ని ఉన్నట్లుగా చూపించినట్లు విచారణలో వెల్లడైంది.

# జగన్ సెల్ఫ్ గోల్ చేసుకున్నారా..



**విజయవాడ మే 26 పెన్ పవర్:**
వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్లు , ఆయన అనుసరిస్తున్న రాజకీయ వ్యూహాలపై ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఆయన ఎంచుకుంటున్న అంశాలు, అవి రివర్స్ అవుతున్న తీరుపై రాజకీయ విశ్లేషకులు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వైఎస్ జగన్ ప్రెస్ మీట్లలో తరచుగా ఎదురవుతున్న ప్రధాన సమస్య సందర్భోచితం కాని వ్యాఖ్యలు . ఏదైనా ఒక ప్రజా సమస్యపై మాట్లాడాలని భావించినప్పుడు, అనూహ్యంగా ఆయన గతం వైపు లేదా కుటుంబ చరిత్ర వైపు వెళ్తున్నారు. ఇటీవల ఆయన తన తాత రాజారెడ్డి, బాబాయ్ వివేకా హత్యల గురించి ప్రస్తావించడం రాజకీయంగా టీడీపీకి పెద్ద అస్త్రంగా మారింది. అసలు చర్చను పక్కదారి పట్టించి, కడప ఫ్యాక్షన్ చరిత్రను ప్రజల్లోకి మళ్ళీ తీసుకెళ్ళేలా ఆయన వ్యాఖ్యలు ఉంటున్నాయి. ఇది ఆయనకు తెలియకుండా జరుగుతున్న ఫ్లో కాదని, భావోద్వేగంతో సానుభూతి పొందే ప్రయత్నమని కొందరు భావిస్తున్నప్పటికీ, అది అంతిమంగా విపక్షాలకు అనుకూలంగా మారుతోంది.జగన్ ఎప్పుడైతే ఫ్యాక్షన్ లేదా హత్యల ప్రస్తావన తెస్తున్నారో, అప్పుడే టీడీపీ నాయకులు పక్కా ప్రణాళికతో పాత రికార్డులను, నాటి పత్రికల క్లిప్పింగులను సోషల్ మీడియాలో వదులుతున్నారు. జగన్ ఒక పాయింట్ మాట్లాడితే, టీడీపీ నేతలు పది పాత విషయాలను బయటకు తీస్తున్నారు. దీనివల్ల జగన్ చెప్పాలనుకున్న ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యం పక్కకు పోయి, పాత నేరాల చరిత్రపైనే చర్చ సాగుతోంది. ఇది వైఎస్సార్సీపీకి వ్యూహాత్మక తప్పిదమనే చెప్పాలి.ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై పోరాటం చేయాలంటే నిత్యావసర ధరలు, నిరుద్యోగం, లేదా అభివృద్ధి పనుల్లో జాప్యం వంటి అంశాలను ఎంచుకోవాలి. కానీ, వైసీపీ తరచుగా వ్యక్తిగత దూషణలు లేదా గతంలో జరిగిన సంఘటనల చుట్టూనే తిరుగుతోంది. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గట్టిగా వినిపించడంలో వైసీపీ విఫలమవుతోంది. దీనివల్ల ప్రభుత్వ వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో ఆ పార్టీ వెనుకబడుతోంది. జగన్ ప్రెస్ మీట్ తర్వాత నెరేటివ్ సెట్ చేయడంలో సోషల్ మీడియా వింగ్ విఫలమవుతోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఆయన ప్రసంగంలోని పాజిటివ్ పాయింట్స్ కంటే, ఆయన మాట్లాడిన వివాదాస్పద వ్యాఖ్యలే హైలైట్ అవుతున్నాయి. మెయిన్ స్ట్రీమ్ మీడియా కూడా ఈ వివాదాస్పద వ్యాఖ్యలనే ప్రధాన వార్తలుగా ఇస్తుండటంతో, సామాన్య ప్రజల్లో జగన్ ఇంకా పాత గొడవల్లోనే ఉన్నారనే భావన కలుగుతోంది. ఇది పార్టీ ఇమేజ్‌ను మరింత దెబ్బతీస్తోంది. జగన్ తన సహజ ధోరణిలో మాట్లాడుతూ భావోద్వేగానికి గురవుతున్నారు. అయితే, సలహాదారులు ఆయనకు సరైన ఇన్పుట్స్ ఇవ్వకపోవడం లేదా ఆయన ఎవరి మాట వినకపోవడం వల్ల ఈ తప్పిదాలు జరుగుతున్నాయి. తనను తాను రక్షించుకునే క్రమంలో ఆయన చేస్తున్న వ్యాఖ్యలు, ప్రత్యర్థులకు దాడి చేయడానికి అవకాశాన్ని ఇస్తున్నాయని వైసీపీ క్యాడర్ భావిస్తోంది. వైసీపీ ఇలాంటి సమయంలో తన వ్యూహాన్ని మార్చుకోవాల్సి ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. గతాన్ని తవ్వడం మానేసి, వర్తమానంలో ప్రజలకు ఏం అవసరమో ఆ సమస్యలపై మాత్రమే ఫోకస్ చేయాలి. ఒక క్రమపద్ధతిలో, డేటాతో కూడిన విమర్శలు చేస్తేనే ప్రభుత్వ వ్యతిరేకతను పట్టుకోగలరు. లేదంటే ప్రతి ప్రెస్ మీట్ ప్రత్యర్థులకు ఒక పండుగలా మారి, వైసీపీని మరింత రక్షణలో పడేస్తుందన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది.

# పవన్ మార్క్ యాక్షన్ షురూ



**రాజమండ్రి మే 26 పెన్ పవర్:**
అనారోగ్యం నుంచి కోలుకున్న తర్వాత ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మళ్లీ యాక్టివ్ అయ్యారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసుకోవడం లేదు, నేతలపై వస్తున్న ఆరోపణలపై రియాక్ట్ కావడం లేదు అంటూ వస్తున్న విమర్శలకు చెక్ పెట్టే ప్రయత్నం గట్టిగానే చేసారు పవన్. అలాగే జనసేన ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కూడా టైం కేటాయిస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన లైంగిక దోపిడీ ఆరోపణల వివాదం లో రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ను తన వద్దకు పిలిపించుకున్న పవన్ కళ్యాణ్ చెడా మడా క్లాస్ పీకారని సమాచారం. శ్రీధర్ తనపై లైంగిక దోపిడీకి పాల్పడ్డారని ఒక మహిళా ఉద్యోగి చేసిన ఆరోపణలు తీవ్ర సంచలనం సృష్టించాయి. ఆమె వరుసగా కొన్ని వీడియోలు రిలీజ్ చేసి పవన్ కళ్యాణ్ తనకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు. దీనిపై పవన్ కళ్యాణ్ కూడా ఎందుకు సైలెంట్ గా ఉంటున్నారు అంటూ విపక్షాలు కూడా దాన్ని రాజకీయం చేసే ప్రయత్నం చేసాయి. దీనిపై అన్ని నివేదికలు చెప్పించుకున్న తర్వాత శ్రీధర్ ని పిలిపించుకున్న పవన్ ఆయన వివరణ తీసుకున్నారు. నైతిక పరమైన అంశాల్లో ఇలాంటి ఆరోపణ వస్తే సహించేది లేదంటూ గట్టిగా చెప్పడం తో శ్రీధర్ తన విప్ పదవికి రాజీనామా చేశారు ఇక పోలవరం ఎమ్మెల్యే బాలరాజు సైతం ఆ మధ్య చంద్రబాబు పై కొన్ని వ్యాఖ్యలు చేశారు. దీనిపై కూడా సీరియస్ అయిన పవన్ కళ్యాణ్ తన ఆఫీస్ లో బాలరాజు కి క్లాస్ పీకారు. కూటమి ప్రతిష్టను దెబ్బతీసే ఎలాంటి వ్యాఖ్యలు బహిరంగంగా చేయొద్దు అంటూ ఏవైనా విషయాలు ఉంటే పార్టీలోనే చర్చించాలి తప్ప లేనిపోని వివాదాలు సృష్టించొద్దని గట్టిగా చెప్పారు. చిర్రి బాలరాజు పై వస్తున్న ఆరోపణలకు నాలుగు వారాల్లో సమాధానం చెప్పాలంటూ టైం ఇచ్చారు. గోదావరి జిల్లాలో వరుస పర్యటనలు మొదలుపెట్టారు పవన్. గోదావరి ప్రాంతంలో పవన్ కళ్యాణ్ కు జనసేనకు ఉన్న పట్టు చాలా ముఖ్యమైనది. స్థానికంగా ఉన్న నాయకుల్లోనూ కార్యకర్తల్లోనూ జోష్ నింపడానికి పవన్ ఈ పర్యటన ఉపయోగించుకోబోతున్నారు. అలాగే పుష్కరాల పనులు నేపథ్యంలో రాజమండ్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్వయంగా పరీక్షిస్తున్నారు. గత ఎన్నికల్లో కేవలం 24 సీట్లు పోటీ చేసిన జనసేనను రాబోయే ఎన్నికల్లో మరిన్ని ఎక్కువ సీట్లు కు పెంచేలా వ్యూహం అయితే రెడీ చేస్తున్నారు జనసేనాని. వచ్చే ఎన్నికల్లోనూ కూటమి కలిసే పోటీ చేస్తుంది అని ఇప్పటికే పలుమార్లు హింట్ ఇచ్చారు పవన్. అయితే దీనిపై జనసేన క్షేత్రస్థాయి అభిమానుల్లో అసంతృప్తి ఉన్నమాట వాస్తవం అని పవన్ వరకూ నివేదికలు వెళ్లాయి. వాటిని దృష్టిలో పెట్టుకునే యువకులను, తనకున్న అభిమానులను, గ్రౌండ్ లెవెల్ కార్యకర్తలను సంతృప్తిపరిచేలా పవన్ కళ్యాణ్ తన పర్యటనలు రెడీ చేస్తున్నారు. అందుకే ఒకవైపు ఇలాంటి టూర్స్ వేస్తూనే మరోవైపు పార్టీలో ఆరోపణలు, వివాదాలు ఎదుర్కొంటున్న నాయకులకు క్లాసులు పీకుతూ పార్టీని రిపేర్ చేసే పనిలో పడ్డారు జనసేనాని.విపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వాన్ని కామెంట్ చేయడం ఈజీయే కానీ ఎంత వద్దన్నా అధికారంలో ఉన్నప్పుడు ప్రజల్లో ఎంతో కొంత అసంతృప్తి అయితే ఉంటుంది. అందుకే కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని పవన్ తన పార్టీపై ప్రజల్లో భరోసా కల్పించే ప్రయత్నంలో పడ్డారని విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు.

# కార్మికులకు నైపుణ్య శిక్షణ

**విజయవాడ మే 26 పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిర్మాణంలో వెన్నెముకలా నిలిచే సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో విప్లవాత్మక అడుగులు వేసింది. కుదేలైన నిర్మాణ రంగాన్ని, కార్మిక వ్యవస్థలను ముఖ్యమంత్రి చంద్రబాబు తన దార్శనికతతో పునరుద్ధరించారు. కార్మికులకు నైపుణ్య శిక్షణ ఇప్పించడంతో పాటు, సమాజంలో వారి గౌరవాన్ని పెంచేలా లేబర్ అడ్డాల నిర్మాణం, వైద్య సంరక్షణ కోసం సరికొత్త ఈఎస్ఐ ఆసుపత్రుల ఏర్పాటు వంటి చర్యలతో కూటమి ప్రభుత్వం కార్మికులకు కొండంత అండగా నిలిచింది.ఉపాధి కోసం కూడళ్లలో ఎండనక, వాననక నిలబడే దినసరి కూలీల కష్టాలకు పరిష్కారంగా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు వంటి నగరాలతో పాటు ఉమ్మడి జిల్లాల కేంద్రాల్లో ఆధునిక లేబర్ అమెనిటీస్ సెంటర్స్ (లేబర్ అడ్డాల) ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ కేంద్రాల ద్వారా కార్మికులకు స్వచ్ఛమైన తాగునీరు, విశ్రాంతి గదులు, మరుగుదొడ్లతో పాటు ఉద్యోగ సమాచారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను అందిస్తున్నారు. పని లేని సమయాల్లో కార్మికులకు అనుభవంతో పాటు టెక్నాలజీని జోడించి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ రూపొందించారు.రాష్ట్రంలోని 88 లక్షల మంది అసంఘటిత కార్మికులు, అందులోని 18 లక్షల భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు ధీమా కల్పిస్తూ గతంలో నిలిచిపోయిన పథకాలను ప్రభుత్వం పునరుద్ధరించింది. ప్రస్తుతం కార్మిక కుటుంబాలకు ప్రసూతి సహాయం కింద రూ. 20 వేలు, వివాహ కానుకగా రూ. 40 వేలు, సహజ లేదా ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ. 20 వేల తక్షణ సహాయంతో పాటు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 60 వేలు అందిస్తూ ఉచిత వైద్య పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు.పారదర్శకత, భద్రత సూత్రాలతో ఫ్యాక్టరీల శాఖను బలోపేతం చేసిన ప్రభుత్వం, నిబంధనలు ఉల్లంఘించిన 23 ఫ్యాక్టరీలపై కఠిన చర్యలు తీసుకుంది. కార్మికుల ప్రాణ రక్షణ కోసం సేఫ్టీ అలర్ట్, ఇన్సిడెంట్ అలర్ట్ వంటి కార్యక్రమాలు ప్రారంభించింది. జేఎన్‌టీయూ, ఎస్వీయూ వంటి ప్రతిష్టాత్మక యూనివర్శిటీలతో ఒప్పందాలు కుదుర్చుకుని, 360 పరిశ్రమల్లో థర్డ్ పార్టీ సేఫ్టీ ఆడిట్లు, వందలాది మాక్ డ్రిల్స్ నిర్వహించడం ద్వారా పారిశ్రామిక భద్రతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచింది.రాష్ట్రంలోని 15 లక్షల మంది ఇన్సూర్డ్ పర్సన్స్ ఆరోగ్య రక్షణే ధ్యేయంగా భీమా వైద్య సేవల శాఖను ప్రభుత్వం ఆధునీకరించింది. అచ్యుతాపురంలో కొత్త ఈఎస్ఐ ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు తిరుపతి, గుంటూరు, కర్నూలు, శ్రీసిటీ, నెల్లూరు ప్రాంతాలలో ఆసుపత్రుల విస్తరణకు భూములు కేటాయించారు. విశాఖపట్నంలో జూ×జ మెడికల్ కాలేజీ, అమరావతిలో 500 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వీఎ ఎముశ్రీష్ట్ర, వ–ూబంష్టునష్ట్రఉ వంటి మొబైల్ యాప్‌ల ద్వారా ఔషధాల పంపిణీలో పూర్తి పారదర్శకతను తీసుకువస్తూ కార్మికుల ప్రాణాలకు, ఆరోగ్యానికి ఢోకా లేకుండా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా సాగించింది.

# వర్మ చుట్టూ పెరుగుతున్న టీడీపీ మద్దతు..

**కాకినాడ, మే 26 పెన్ పవర్:** పిఠాపురం రాజకీయాల్లో మరోసారి ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. టీడీపీ నేత పిఠాపురం వర్మ అలియాస్ ఎస్వీఎస్ఎన్ వర్మ పేరు ఇప్పుడు మళ్లీ చర్చనీయాంశంగా మారింది. 2024 ఎన్నికల సమయంలో ఆయనకు ఎమ్మెల్యే టికెట్ దక్కకపోవడం అప్పట్లో పెద్ద రాజకీయ చర్చకు దారితీసింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేయాలని నిర్ణయించడంతో వర్మకు టికెట్ అవకాశాలు ముగిశాయి.అప్పుడు పార్టీ పెద్దలు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని హామీ ఇచ్చారని వర్మ అనుచరులు భావించారు. అయితే ఆ హామీ అమలు కాలేదని వారు ఇప్పుడు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో వర్మకు ఉన్న నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలు కూడా తొలగించడంతో ఆయన వర్గం మరింత నిరాశకు గురైంది. ఆ పరిణామాల తర్వాత వర్మ కాకినాడ కు వెళ్లి అక్కడే ఉంటున్నారు.అయితే రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటారని అనుకున్న సమయంలో కొత్త పరిణామాలు కనిపిస్తున్నాయి. పిఠాపురం ప్రాంతానికి చెందిన టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాకినాడలోని వర్మ నివాసానికి వెళ్లడం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది. గ్రామ స్థాయి నాయకుల నుంచి కీలక నేతల వరకు చాలామంది ఆయనను కలిసి మద్దతు ప్రకటిస్తున్నారని సమాచారం.పిఠాపురం పరిధిలోని పలు గ్రామాల నుంచి వచ్చిన నాయకులు వర్మకు ధైర్యం చెబుతూ ఆయన ఇంకా తమ నాయకుడేనని చెబుతున్నారని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కొందరు నేతలు నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితులను కూడా ఆయనకు వివరిస్తున్నారని అంటున్నారు. దీంతో వర్మ పరోక్షంగా అయినా పిఠాపురం రాజకీయాలపై దృష్టి కొనసాగిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇదే అంశం ఇప్పుడు జనసేన వర్గాల్లో అసహనానికి కారణమైందని సమాచారం. ఇంచార్జి బాధ్యతలు లేని పరిస్థితిలో కూడా వర్మ నియోజకవర్గ రాజకీయాల్లో చురుకుగా వ్యవహరించడం సరైన విధానం కాదని కొందరు జనసేన నాయకులు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది. కూటమి ధర్మానికి ఇది విరుద్ధమని కూడా వారు వ్యాఖ్యానిస్తున్నారట.అయితే తనను కలవడానికి వచ్చే నాయకులను తాను ఆపలేనని వర్మ చెబుతున్నట్లు సమాచారం. తమ పార్టీ కార్యకర్తలు అభిమానంతో వస్తుంటే వారిని నిరాకరించడం ఎలా సాధ్యమవుతుందని ఆయన సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు ప్రచారం సాగుతోంది. పార్టీ క్యాడర్ తనతోనే ఉందని ఆయన వర్గం కూడా ధీమా వ్యక్తం చేస్తోంది.ఇప్పటికే కాకినాడలో వర్మను కలిసేందుకు వస్తున్న నాయకుల సంఖ్య పెరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాలపై టీడీపీ అధిష్టానం ఎలా స్పందిస్తుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మరోవైపు జనసేన వర్గాలు మాత్రం ఈ వ్యవహారంపై అసంతృప్తితో ఉన్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# రాజ్ కసిరెడ్డితో టీడీపీ ఎంపీ బిజినెస్ లింక్ లు లాగుతున్న అధికారులు


**విజయవాడ, మే 26 పెన్ పవర్:** రాజ్ కసిరెడ్డి.. ఈ పేరు ఇటీవల కాలంలో ఏపీ రాజకీయాల్లో మార్మోగిన విషయం తెలిసిందే. వైసీపీ హ యాంలో లిక్కర్ కుంభకోణానికి పాల్పడిన తొలి నిందితుడిగా(ఏ1) రాజ్ కసిరెడ్డిని విచారణాధికారులు పేర్కొన్నారు. నిన్న మొన్నటి వరకు కూడా కసిరెడ్డి విజయవాడ జైల్లోనే ఉన్నారు. ఇటీవల షరతులతో కూడిన బెయిల్ రావడంతో బయటకు వచ్చారు. అయితే.. ఈయనతో టీడీపీ ఎంపీకి సంబంధాలతో పాటు.. వ్యాపార బంధాలుగా ఉండడం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. రాజ్ కసిరెడ్డితో కలిసి విజయవాడ ఎంపీ, టీడీపీ నాయకుడు కేశినేని శివనాథ్ వ్యాపారాలు చేసినట్టు స్వయంగా ఎంపీనే చెప్పారు. రాజ్‌కసిరెడ్డికి చెందిన ఇశ్వానీ కంపెనీతో కేశినేని డెవలపర్స్ కలిసి పని చేసినట్టు పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ సంస్థగా ఏర్పడి వ్యాపార భాగస్వామిగా ఉన్నట్టు వివరించారు. తాజాగా ఎంపీ కేశినేని సతీమణికి ఈడీ అధికారులు నోటీసులు ఇచ్చారు. దీనిపై పెద్ద ఎత్తున మీడియాలో చర్చ రావడంతో ఎంపీ స్పందించారు. కసిరెడ్డితో కలిసి వ్యాపారాలు చేసిన మాట వాస్తవమేనన్నారు. అయితే.. 2022లో లిక్కర్ కుంభకోణం వెలుగు చూశాక.. ఆయనతో దూరం పాటిస్తున్నామన్నారు. ప్రస్తుతం .. తమకు, రాజ్ కసిరెడ్డికి మధ్య ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. అయితే.. తాజాగా వచ్చిన నోటీసులు లిక్కర్‌కు సంబంధించినవిగా జరుగుతున్న ప్రచారాన్ని ఎంపీ తోసిపుచ్చారు. ఈ నోటీసులకు–వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ అక్రమాలకు సంబంధం లేదన్నారు. గతంలో తాము రాజ్ కసిరెడ్డితో కలిసి వ్యాపారాలు చేసినప్పుడు.. 35 లక్షల రూపాయలకు ఒక ఆర్కిటెక్ట్‌కు బదిలీ చేశామన్నారు. దానికి సంబంధించిన లావాదేవీలపైనే ఈడీ అధికారులు తాజాగా నోటీ సులు ఇచ్చి నట్టు పేర్కొన్నారు. తన భార్య సదరు కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్నట్టు వివరించారు. తాము అక్రమాలు, అన్యాయాలకు దూరంగా ఉంటామని.. ప్రజల సొమ్ముతినే రకం కాదని ఆయన వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

చిన్నితో బంధమేనాపీలో ఇప్పుడు ఓ వార్త పెను సంచలనమే రేపుతోంది. వైసీపీ హయాంలో జరిగిందని భావిస్తున్న లిక్కర్ కుంభకోణంలో ఆ పార్టీ నేతలతో పాటుగా టీడీపీ నేతల హస్తమూ ఉందా? అన్న కోణంలో ఇప్పుడు ఆసక్తికర చర్చలు జరుగుతున్నాయి.విజయవాడ ఎంపీగా కొనసాగుతున్న టీడీపీ నేత కేశినేని శివనాథ్ (కేశినేని చిన్ని) సతీమణి కేశినేని జానకి లక్ష్మికి ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నుంచి నోటీసులు అందాయన్న వార్త ఈ వాదనలకు బలం చేకూరుస్తోంది. అయితే తన సతీమణికి ఈడీ నోటీసులు జారీ అయినట్టుగా వస్తున్న వార్తల్లో నిజం లేదని స్వయంగా టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు.టీడీపీ ఎంపీ సతీమణికి ఈడీ నోటీసులు రాలేదని స్వయంగా ఆ ఎంపీనే చెబుతోంటే... ఈ వ్యవహారంలో అసలు ఏం జరిగిందన్న విషయం తేలాలి కదా. ఆ వివరాల్లోకి వెళితే... కేశినేని చిన్ని సతీమణి జానకి లక్ష్మికి ఈడీ నోటీసులు జారీ అయినట్లుగా పలు వార్తా సంస్థలు సోమవారం ఓ వార్తను ప్రసారం చేశాయి.ఈ నోటీసులు కూడా లిక్కర్ స్కాంకు సంబంధించిన విచారణలోనే భాగంగా వచ్చాయని కూడా సదరు కథనాలు తెలిపాయి. అంతేకాకాకుండా ఇప్పటికే ఓ దఫా జానకి లక్ష్మికి నోటీసులు వచ్చాయని, ఆమె విచారణకు రాకపోవడంతో మరోమారు ఈడీ నోటీసులు జారీ చేసిందని కూడా ఆ కథనాలు వెల్లడించాయి. ఈ నెల 27న తమ ముందుకు విచారణకు హాజరు కావాలని కూడా సదరు నోటీసుల్లో ఈడీ పేర్కొన్నట్లు సమాచారం.అయితే ఈ వార్తలు వెలువడ్డ వెంటనే కేశినేని చిన్న రంగంలోకి దిగిపోయారు. లిక్కర్ స్కాంలో తన సతీమణికి ఈడీ నోటీసులు అన్న మాట పూర్తిగా అవాస్తవమని ఆయన చెప్పారు. ఫ్రైడ్ ఇన్ ఫ్రా కంపెనీకి ఈడీ నోటీసులు జారీ చేసిందని చెప్పిన చిన్ని... కొందరు ఆ నోటీసులు తన భార్యకు వచ్చినట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఓ గృహిణిని ఇలా పూర్తి వివరాలు తెలుసుకోకుండా బజారుకు లాగడం మంచి పద్ధతి కాదని కూడా ఆయన అన్నారు. ఏదేనీ విషయంలో పూర్తి వివరాలు తెలుసుకుని వార్తలు ప్రసారం చేయాలని, ఇక మహిళలకు సంబంధించిన విషయాల్లో ఈ తరహా జాగ్రత్తలు మరింతగా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.కేశినేని చిన్ని చెప్పిన వివరాల ప్రకారం అసలు విషయంలోకి వస్తే... లిక్కర్ స్కాంలో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి, ఆయన సంస్థలకు ఇతర సంస్థలతో ఉన్న సంబంధాలపై ఈడీ ఆరా తీసిందట. ఈ క్రమంలో రాజ్ కసిరెడ్డితో ఫ్రైడ్ ఇన్ ఫ్రాకు సంబంధాలున్నట్లు తేలిందట.అంతేకాకుండా ఈ సంస్థకు రాజ్ కసిరెడ్డి నుంచి లావాదేవీలు కూడా జరిగాయట. ఈ లావాదేవీలు ఎలాంటివన్న అంశాన్ని తేల్చేందుకు రంగంలోకి దిగిన ఈడీ... ఫ్రైడ్ ఇన్ ఫ్రాకు నోటీసులు జారీ చేసిందట, సదరు సంస్థ ప్రతినిధులు ఈడీ ముందుకు విచారణకు సిద్ధమవుతున్నట్లుగా సమాచారం.అయితే ఫ్రైడ్ ఇన్ ఫ్రా, రాజ్ కసిరెడ్డి సంస్థలతో పాటు కేశినేని చిన్నికి సంబంధించిన ఓ సంస్థ ఒకే అడ్రెస్ పెట్టి కంపెనీలను రిజిస్టర్ చేసినట్టుగా గతంలో ఆరోపణలు వినిపించాయి. ఈ ఆరోపణలనూ చిన్ని ఖండించారు.

ఇక ఫ్రైడ్ ఇన్ ఫ్రాకు అసలు డైరెక్టర్లే లేరని కూడా చిన్ని వివరణ ఇచ్చారు. కేశినేని రియల్ ఎస్టేట్ కంపెనీలో మాత్రమే తన సతీమణి డైరెక్టర్ గా ఉన్నారనిఎందు, ఆమెకు ఫ్రైడ్ ఇన్ ఫ్రాతో ఎలాంటి సంబంధాలు లేవని కూడా ఆయన వివరణ ఇచ్చారు. మొత్తంగా కేశినేని సతీమణికి ఈడీ నోటీసులు వచ్చాయన్న వార్తలు కలకలమే రేపాయి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## పేరుకే జైలు శిక్ష.. బయట ఉండేదే ఎక్కువ? డేరాబాబాకు 16 సారి పెరోల్!



హరియాణాలోని డేరా సచ్చా సౌదా అధినేత గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ (డేరా బాబా) మరోసారి వార్తల్లో నిలిచారు. తన శిష్యురాళ్లపై అత్యాచారానికి ఒడిగట్టి, 20 ఏళ్ల కఠిన జైలు శిక్ష అనుభవిస్తున్న ఈ 'బాబా'కు హరియాణా ప్రభుత్వం తాజాగా 30 రోజుల పెరోల్ మంజూరు చేసింది. మంగళవారం ఉదయాన్నే ఆయన రోహ్‌తక్‌లోని సునారియా జైలు నుంచి బయటకు వచ్చారు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే, 2017లో ఆయనకు శిక్ష పడినప్పటి నుంచి జైలు వెలుపలికి రావడం ఇది 16వ సారి అంటున్నారు. ఈ నేపథ్యంలో దేరా బాబాకు పెరోల్ మంజూరుపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది.

**జైలు కంటే బయటే ఎక్కువ కాలం**

సాధారణ ఖైదీలకు పెరోల్ రావాలంటే ఎన్నో నిబంధనలు, నెలల తరబడి నిరీక్షణ తప్పదని చెబుతున్నారు. కానీ దేరా బాబా విషయంలో మాత్రం చట్టం చాలా ఉదారంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తున్నారు. జైలుకు వెళ్లిన నుంచి డేరా బాబు 16 సార్లు పెరోల్ పై బయటకు రావడంపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తాజాగా 30 రోజుల పెరోల్‌తో కలిపితే, గత తొమ్మిదేళ్లలో ఆయన జైలు వెలుపల గడిపిన మొత్తం రోజులు 436 రోజులకు చేరుకున్నాయని లెక్కలు చెబుతున్నారు.

**ఏడాదిలోనే రెండోసారి**


ఇప్పటి వరకు మొత్తం 16 సార్లు పెరోల్ పై బయటకు వచ్చిన దేరాబాబాకు ఈ ఏడాది రెండోసారి పెరోల్ ఇచ్చినట్లు చెబుతున్నారు. గత జనవరిలో ఆయనకు 40 రోజుల పెరోల్ లభించింది. అది ముగిసిన కొన్ని నెలలు తిరక్కుండానే తాజాగా మళ్లీ 30 రోజుల పెరోల్ పై బయటకు పంపారు. దీంతో డేరా బాబా శిక్ష అనుభవిస్తున్నట్లు లేదని నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. అప్పుడప్పుడు జైలుకు వెళ్లి.. వర్క్ ఫ్రం పద్ధతిలోనే జైలు శిక్ష పూర్తి చేస్తున్నారని వ్యాఖ్యానిస్తున్నారు.

కాగా, డేరా బాబాకు పెరోల్ లభించిన ప్రతిసారీ దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేగుతోంది. హరియాణా, పంజాబ్, రాజస్థాన్, ఢిల్లీ రాష్ట్రాల్లో డేరా సచ్చా సౌదాకు లక్షలాది మంది భక్తులు ఉన్నారు. వీరి ఓట్ల కోసమే డేరా బాబాకు తరచుగా పెరోల్ పై బయటకు పంపుతున్నారని విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. గతంలో ఢిల్లి, హరియాణా, పంజాబ్ ఎన్నికలకు సరిగ్గా కొన్ని రోజుల ముందే దేరాబాబాకు పెరోల్ ఇచ్చారని ప్రతిపక్షాలు, సిక్కు సంఘాలు ఎత్తిచూపుతున్నాయి. ఓట్ల రాజకీయాల కోసమే హరియాణా ప్రభుత్వం డేరా బాబాకు పదే పదే ఇలాంటి వెసులుబాటు కల్పిస్తోందని సామాజిక సంస్థలు ఆరోపిస్తున్నాయి.

**చట్టం ఏం చెబుతోంది?**

హరియాణా ప్రభుత్వం రూపొందించిన 'హరియాణా గుడ్ కండక్ట్ ప్రిజనర్స్ (టెంపరరీ రిలీజ్) యాక్ట్, 2022' ప్రకారం జైల్లో సత్ప్రవర్తన కలిగిన ఖైదీలు ఒక క్యాలెండర్ ఇయర్ లో గరిష్టంగా 70 రోజుల పెరోల్, 21 రోజుల ఫర్లో పొందేందుకు చట్టబద్ధమైన హక్కు ఉంటుందని అంటున్నారు. డేరా బాబా తరఫు న్యాయవాదులు సరిగ్గా ఈ చట్టంలోని లొసుగులను, నిబంధనలను వాడుకుంటూ ఏడాదికి రెండు మూడు సార్లు ఆయన్ను బయటకు తీసుకువస్తున్నారని చెబుతున్నారు.

## రోడ్డు వేయడం లేదు.. ఒక హెలికాప్టర్ ఇప్పించండి..! హోం మంత్రి అమిత్ షాకు షాకింగ్ లెటర్..



సమస్యల పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరిగి విసిగిపోతే సామాన్యుడు ఏం చేస్తాడు? కొందరు ధర్నాలు చేస్తారు, మరికొందరు నిరసనలు తెలుపుతారు. కానీ ఛత్తీస్‌గఢ్‌లోని నక్సల్స్ ప్రభావిత సుక్మా జిల్లాకు చెందిన ఒక మారుమూల గ్రామ ప్రజలు మాత్రం ఏకంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షాకి షాకింగ్ లేఖ రాశారు. 'మాకు రోడ్లు వేయడం లేదు.. కనీసం అత్యవసర పరిస్థితుల్లో ఊరు దాటడానికి ఒక హెలికాప్టర్ అయినా ఇవ్వండి' అంటూ వారు వినూత్నంగా ఆలోచించి లేఖ రాశారు. గ్రామస్థులు తమ నిరసనను వ్యంగ్యంగా తెలియజేయడానికి హెలికాప్టర్ ఇవ్వాలని కోరడంతో ఆ లేఖ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ కంటెంట్ గా మారిపోయింది.

**పదేళ్లుగా నరకం**

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా మారుకి గ్రామస్థుల దశాబ్ద కాలంగా రోడ్డు కోసం నిరీక్షిస్తున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ హోంమంత్రి అమిత్ షాకి షాకింగ్ లేఖ రాశారు. గ్రామానికి రోడ్లు, కల్వర్టుల నిర్మాణం కోసం పదేళ్ల క్రితం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అయితే, పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు రోడ్డు నిర్మించకపోగా, ఉన్న కాస్త దారిని గుంతలుగా తవ్వి వదిలేశారు. అంతేకాకుండా పదేళ్లుగా ఆ గుంతలు అలాగే ఉండిపోవడంతో, వర్షాకాలంలో రోడ్డు బురదమయంగా మారుతోంది. కనీసం నడవడానికి కూడా వీల్లేని పరిస్థితి నెలకొందని గ్రామస్థులు లేఖలో హోంమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. తమ గ్రామానికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, రోడ్లు వేయాలని మారుకి గ్రామ ప్రజలు స్థానిక పంచాయతీ అధికారుల నుంచి జిల్లా కలెక్టర్ వరకు అందరి చుట్టూ తిరుగుతున్నా, ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో విసిగిపోయిన ప్రజలు చివరకు హెలికాప్టర్ సమకూర్చాలని కోరుతూ హోంమంత్రికి లేఖ రాయాలని వినూత్న నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు.

**నరకయాతన**

గ్రామంలో ఎవరికైనా ఆరోగ్యం క్షీణించినా, గర్భిణుల ప్రసవ సమయం ఆసన్నమైనా ఆస్పత్రికి తీసుకెళ్లడం ఒక పెద్ద యుద్ధంలా మారిందని వాపోతున్నారు. రోడ్డు సరిగ్గా లేకపోవడంతో అంబులెన్స్ రావడం లేదని తెలిపారు. రోగులను మంచాలపై లేదా కావిళ్లపై మోసుకుంటూ కిలోమీటర్ల దూరం ప్రధాన రహదారి వరకు తీసుకువెళ్లాల్సి వస్తోందని, సమయానికి వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నా అధికారుల్లో చలనం ఉండటం లేదని లేఖలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, హెలికాప్టర్ కావాలంటూ గిరిజనులు రాసిన లేఖ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. డిజిటల్ ఇండియాలో ఇలాంటి సమస్యలు కూడా ఉన్నాయంటూ ఆ లేఖను నెటిజన్లు పెద్ద ఎత్తున షేర్ చేస్తున్నారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నారు.

## "బ్యాన్ అయ్యావ్ బాస్!" నుంచి "వెల్కమ్ బ్యాక్" వరకూ.. అమెరికా ఎంట్రీతో ఇండియన్ స్టూడెంట్స్‌కు కొత్త ఆశ!



అమెరికా వెళ్లే ప్రతి భారతీయ విద్యార్థి జీవితంలో 'జాతక చక్రం' కంటే ఇమ్మిగ్రేషన్ చక్రాన్నే ఎక్కువ నమ్ముతుంటారు. ఎందుకంటే అక్కడ మూడు భయాలు ఎప్పుడూ కామన్‌గా ఉంటాయి. వీసా ఇంటర్వ్యూ, యూనివర్సిటీ ఫీజు , ఎయిర్‌పోర్ట్‌లో ఇమ్మిగ్రేషన్ ఆఫీసర్ ముఖం.. ఇటీవల ఓ భారతీయ ఎఫ్-1 విద్యార్థి అమెరికాలోకి మళ్లీ అడుగుపెట్టిన వింత విచిత్ర ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. "కొత్త ఇమ్మిగ్రేషన్ రూల్స్ వచ్చాయి.. నీకు అమెరికాలోకి నో ఎంట్రీ.. నువ్వు బ్యాన్ అయ్యావ్ బాస్!" అంటూ ఎయిర్‌లైన్ సిబ్బంది మొదట గుండె ఆగే షాక్ ఇవ్వడం.. చివరికి అదే విద్యార్థిని నవ్వుతూ అమెరికాలోకి పంపించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

**అసలు కథేంటంటే..?**

ఈ కథలోని హీరోగారు ఏడునెలల పాటు అమెరికా బయటే భారత్‌లో ఉంటూ.. స్టెమ్ ఓపీటీపై హ్యాపీగా రిమోట్‌గా పని చేస్తూ ఉన్నాడు. సాధారణంగా ఆరు నెలలకు మించి అమెరికా బయట ఉంటే ఇమ్మిగ్రేషన్ వద్ద 'థర్డ్ డిగ్రీ' తరహా ప్రశ్నలు ఎదురవుతాయని టాక్. దానికి తోడు తాజాగా పీహెచ్‌డీ అడ్మిషన్ కూడా రావడంతో.. చేతిలో 'ట్రాన్స్‌ఫర్-పెండింగ్ ఐ-20' పట్టుకుని, ధైర్యం చేసి అమెరికాకు బయలుదేరాడు.

**కాని అసలు సినిమా ఎయిర్‌పోర్ట్ కౌంటర్ దగ్గరే మొదలైంది!**

"సార్... న్యూ రూల్స్ ప్రకారం యూ ఆర్ బ్యాన్!" అని ఎయిర్‌లైన్ స్టాఫ్ బాంబ్ పేల్చడంతో ఆ విద్యార్థి గుండె ఒక్కసారిగా జారి కిందపడ్డట్టయ్యిందట. ఆ మాట వినడమే ఆలస్యం.. పక్కనే క్యూలో ఉన్న మిగతా భారతీయ విద్యార్థులు కూడా ఒక్కసారిగా హడలిపోయి, తమ ఫోన్లలో వీసా స్టేటస్‌లు చెక్ చేసుకోవడం స్టార్ట్ చేశారట! అక్కడ సీన్ అలా క్రియేట్ అయ్యింది మరి.

**స్టూడెంట్ క్లాస్.. స్టాఫ్ సైలెన్స్!**

అయితే మనోడు కంగారు పడకుండా గూగుల్ నాలెడ్జ్ కాకుండా ఒరిజినల్ రూల్స్ వాడాడు. "నా ఎఫ్-1 వీసా కొత్త ప్రొక్లమేషన్‌కు ముందే జారీ అయింది. ఒకసారి మీ పాలసీ బుక్ మళ్లీ చెక్ చేయండి ప్లీజ్" అని ప్రశాంతంగా వివరించాడు. దాంతో ఆ ఎయిర్‌లైన్ స్టాఫ్ లోపలికి వెళ్లి.. ఫోన్‌లు చేసి, సిస్టమ్‌లు వెతికి, సూపర్‌వైజర్లను పిలిచి.. మొత్తానికి ఒక 20 నిమిషాల హైడ్రామా నడిపిన తర్వాత బోర్డింగ్ పాస్ చేతిలో పెట్టారు.

**ఇమ్మిగ్రేషన్ అంటే 'ఇంటర్వ్యూ' కాదు.. 'ఇంటెన్స్ థ్రిల్లర్'!**

ఇక అమెరికా బోర్డర్ దాటేటప్పుడు ఎలాంటి ఇంటర్వ్యూ ఉంటుందో అని ఫిక్స్ అయిపోయిన విద్యార్థికి.. అమెరికా ప్రీక్లియరెన్స్ మాత్రం ఊహించని రీతిలో సాఫీగా సాగిపోయింది. కెనడాలోని కాల్గరీ ద్వారా ప్రయాణించిన ఈ విద్యార్థిని అమెరికా అధికారులు కేవలం స్టెమ్ ఓపీటీ , పీహెచ్.డీ అడ్మిషన్, ట్రాన్స్‌ఫర్ ఐ-20 గురించి సింపుల్ ప్రశ్నలే అడిగి.. "వెల్కమ్ బ్యాక్" అనేశారు. అంతే... అంత బిల్డప్ ఇచ్చిన ఎంట్రీ కేవలం ఐదు నిమిషాల్లో ముగిసిపోయింది!

**నెట్‌ఫ్లిక్స్ సీజన్ల కంటే వేగంగా మారే రూల్స్!**

ఈ ఘటన ప్రస్తుతం అమెరికాకు తిరిగి వెళ్లాలనుకుంటున్న భారతీయ విద్యార్థుల్లో పెద్ద ఊరటనిస్తోంది. ముఖ్యంగా "ఎయిర్‌పోర్ట్‌లోనే వెనక్కి పంపేస్తారట", "కొత్త రూల్స్‌తో ఎంట్రీ క్లోజ్" వంటి వాట్సాప్ యూనివర్సిటీ రూమర్ల మధ్య ఈ రియల్ ఎక్స్‌పీరియన్స్ చాలామందికి ధైర్యాన్ని ఇస్తోంది.

**కాని నిపుణులు ఇచ్చే ట్విస్ట్ ఏంటంటే**

"సోషల్ మీడియాలో వచ్చే ప్రతి పోస్టును బ్లైండ్‌గా నమ్మేయకండి బాస్! అధికారిక యూఎస్.సీఐఎస్ , యూనివర్సిటీ, డీఎస్.ఓ మార్గదర్శకాలను మాత్రమే ఫాలో అవ్వండి. ఎందుకంటే అమెరికా ఇమ్మిగ్రేషన్ రూల్స్ ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ సిరీస్ సీజన్ల కంటే వేగంగా మారుతున్నాయి!" అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఏదేమైనా.. ప్రాపర్ డాక్యుమెంట్స్ ఉంటే అమెరికా ఇమ్మిగ్రేషన్ కూడా అరిటాకులో భోజనం పెట్టినంత ఈజీ అని ఈ స్టూడెంట్ నిరూపించాడు!

## పన్నీరు స్నానం చేయించక్కర్లేదు.. కెమికల్ స్నానం చేయించకూడదు కదా? అధికారులపై పవన్ ఆగ్రహం!



రాజమండ్రి పర్యటనలో ఉన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గోదావరి కాలుష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నదిలోకి కలుషిత జలాలు వదిలేస్తున్నా, అధికారులు పట్టించుకోకపోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. మంత్రి దుర్గేష్ పనితీరుపైనా అసంతృప్తి వ్యక్తం చేశారు. టూరిజం మంత్రిగా అన్నీ చూసుకోవాలి? కదా అంటూ అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలోనే పవన్ నిలదీయడం తీవ్ర చర్చనీయాంశంగా మారిందని అంటున్నారు. గోదావరిలో కాలుష్యానికి రాజమండ్రిలోని ఆంధ్ర పేపర్ మిల్స్ కారణమని అధికారులు, ప్రజాప్రతినిధులు పవన్ కు వివరించారు. మంగళవారం ఉదయాన్నే వెంకట నగరం ప్రాంతం నుంచి గోదావరి నది మధ్యలో ఉన్న తూర్పులంక లాగూన్స్ వరకు పడవలో వెళ్లి ఆయన స్వయంగా తనిఖీలు చేపట్టడం తీవ్ర సంచలనంగా మారింది.

**మొబైల్ కిట్స్‌తో అక్కడికక్కడే పరీక్షలు**

పేపర్ మిల్స్ యాజమాన్యం తూర్పులంకలోని ప్రత్యేక మడుగుల్లోకి కాలుష్యకారక రసాయన నీటిని విడిచిపెడుతోందని పవన్ గుర్తించారు. ఈ నీటిని ఏ మేరకు శుద్ధి చేస్తున్నారు? అసలు ఆ ప్రాంత జలాల్లో కాలుష్యం ఎంత మేర ఉందనే విషయాలను పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలించారు. అక్కడికక్కడే నీరు, మట్టి నమూనాలను సేకరించి, మొబైల్ కిట్స్ ద్వారా తక్షణ పరీక్షలు నిర్వహించగా.. నీటిలో ప్రమాదకర స్థాయి కాలుష్యకారకాలు ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. మడుగుల్లో విపరీతంగా గుర్రపుడెక్క పేరుకుపోవడంపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆయన నిలదీశారు. పరిశ్రమలకు ప్రభుత్వం రాయితీలపై భూములు ఇచ్చి ప్రోత్సహిస్తుంటే.. కనీసం పర్యావరణ స్పృహ కూడా లేకపోతే ఎలా? ఇంత కాలుష్యం విడుదల చేస్తున్నా ఆంధ్ర పేపర్ మిల్స్‌కు ఎందుకు నోటీసులు ఇవ్వలేదు? అంటూ పీసీబీ అధికారులపై డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రూ. 13 కోట్ల బకాయిలా?**

ఈ తనిఖీల్లో అధికారుల నిర్లక్ష్యంపై పవన్ కళ్యాణ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కాలుష్యం ఒకవైపు ఉంటే.. సదరు పరిశ్రమ ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ. 13 కోట్ల బకాయిలను ఎందుకు వసూలు చేయలేకపోయారని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని పవన్ ప్రశ్నించారు. 'అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకపోతే.. క్షేత్రస్థాయిలో ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సింది మేమేనంటూ అధికారుల తీరును తప్పుపట్టారు.

**మన పిల్లల్ని ఈ నీళ్లలో స్నానం చేయించగలమా?**

ఈ తనిఖీలకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్) వేదికల్లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. కలుషిత నీటి రంగు, అక్కడి దుస్థితిని చూసి పవన్ కళ్యాణ్ భావోద్వేగానికి గురయ్యారు. ఇలాంటి విషపూరితమైన నీటిని నదిలోకి వదిలితే.. అక్కడ మన పిల్లల్ని స్నానం చేయించే సాహసం మనం చేయగలమా? అని పవన్ ప్రశ్నించిన తీరు సోషల్ మీడియాలో నెటిజన్లను ఆలోచింపజేస్తోంది. గుళ్ళు, గోపురాల చుట్టూ తిరిగితే పుణ్యం వస్తుందో రాదో కానీ, ఈ మురుగునీటిలో మునిగితే మాత్రం జబ్బులైతే ఖచ్చితంగా వస్తాయని పవన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గలగల పారాల్సిన గోదావరి, కృష్ణమ్మలు విలవిలాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పుష్కరాలలో గోదావరి నీరు స్వచ్ఛంగా ఉంటుందని లక్షల మంది భక్తులు తరలివస్తారని, కానీ, జలాలు కాలుష్యంగా మారిపోతే భక్తులు జబ్బుల బారిన పడతారని హెచ్చరించారు.

**నిబంధనలు అందరికీ ఒక్కటే.. పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ**

పరిశ్రమల కాలుష్యం విషయంలో కాలుష్య నియంత్రణ నిబంధనలను ఎవరైనా సరే కచ్చితంగా పాటించాల్సిందేనని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన ఆంధ్ర పేపర్ మిల్స్‌కు తక్షణమే నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. చివరగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. 'పరిశ్రమలు నిబంధనలు పాటించేలా అధికారులు కఠినంగా పని చేయాలి. క్షేత్రస్థాయిలో మీకు చట్టపరంగా లేదా రాజకీయంగా ఏవైనా సమస్యలు ఉంటే నిస్సంకోచంగా చెప్పండి. ముఖ్యమంత్రితో మాట్లాడి వాటిని పరిష్కరిస్తాను. కానీ, పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడితే మాత్రం సహించేది లేదు" అని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు.

## ప్రొఫెసర్ నాగేశ్వర్ ఇంటికి పోలీసులు.. ఏపీ ఫ్యాక్ట్ చెక్ టీమ్ క్లారిటీ ఇదే..



రాజకీయ విశ్లేషకులు, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె. నాగేశ్వర్‌ను ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్టు చేయబోతున్నారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై ఏపీ ఫ్యాక్ట్ చెక్ టీమ్ స్పందించింది. ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను అరెస్ట్ చేసేందుకు ఏపీ పోలీసులు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లారనే వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. అలాంటి ఘటన ఏదీ జరగలేదని స్పష్టం చేయడమే కాకుండా ఉద్దేశపూర్వకంగా కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ట్వీట్ చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీసులు అలర్ట్ అయ్యారు. ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తగా నాగేశ్వర్ ఇంటి వద్ద భద్రత ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు చెబుతున్నారు.

**అంతా అసత్య ప్రచారం**

గత కొంతకాలంగా సోషల్ మీడియా వేదికగా ప్రొఫెసర్ నాగేశ్వర్ ను అరెస్ట్ చేస్తారంటూ తీవ్రస్థాయిలో ఊహాగానాలు వ్యాప్తి చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఇంటికి ఏపీ పోలీసులు వెళుతున్నారంటూ సోషల్ మీడియాలో ఓ ప్రచారం ప్రారంభమైంది. దీనిపై స్పందించిన ఏపీ ఫ్యాక్ట్ చెక్ విభాగం ఇదంతా పూర్తిగా అసత్య ప్రచారమని కొట్టిపారేసింది. కొందరు ఉద్దేశపూర్వకంగానే, పనిగట్టుకుని ఈ తరహా తప్పుడు వార్తలను వ్యాప్తి చేస్తున్నారని పేర్కొంటూ ఎక్స్ ద్వారా అధికారిక ప్రకటన విడుదల చేసింది. ప్రజలు ఇలాంటి పుకార్లను నమ్మవద్దని కోరింది.

**నాగేశ్వర్ ఇంటి వద్ద భద్రత**

మరోవైపు ప్రొఫెసర్ అరెస్ట్ వార్తల ప్రచారం నేపథ్యంలో హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ నాగేశ్వర్ నివాసం వద్ద ఒక్కసారిగా ఉత్కంఠ వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ఘర్షణలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా తెలంగాణ పోలీసులు అలర్ట్ అయ్యారు. నాగేశ్వర్ ఇంటి పరిసర ప్రాంతాల్లో తెలంగాణ పోలీసు సిబ్బంది భారీగా మోహరించినట్లు చెబుతున్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు.

కొద్దిరోజుల క్రితం ప్రొఫెసర్ నాగేశ్వర్ ఏపీ రాజకీయాలపై చేసిన ఓ విశ్లేషణ తీవ్ర దుమారం రేపింది. దీనిపై అధికార కూటమిలోని జనసేన శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రొఫెసర్ పై పోలీసులకు ఫిర్యాదులు చేశాయి. ఇదే సమయంలో పార్టీకి చెందిన మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా ప్రొఫెసర్ నాగేశ్వర్ విశ్లేషణను తప్పుపట్టారు. దీంతో తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రొఫెసర్ ప్రకటించారు. ఈ వివాదానికి ముగింపు పలకాలని ఆయన కోరారు. కానీ, సోషల్ మీడియాలో ప్రొఫెసర్ నాగేశ్వర్ లక్ష్యంగా ఏదో ఒక ప్రచారం జరుగుతోంది. దీంతో తాజాగా ఆయన అరెస్టు కాబోతున్నారంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరగగా, ఏపీ ఫ్యాక్ట్ చెక్ క్లారిటీ ఇచ్చింది. దీంతో ప్రొఫెసర్ పై ప్రభుత్వం ఎలాంటి కఠిన చర్యలు తీసుకునే అవకాశాలు లేవని స్పష్టమైందని అంటున్నారు.

# అంతరిక్షంలోకి మానవ పిండాలు.. చైనా సంచలన ప్రయోగం!

- అంతరిక్షంలోకి కృత్రిమ మానవ పిండాలను పంపిన చైనా
- తియాన్‌గాంగ్ స్పేస్ స్టేషన్‌లో ఈ ప్రయోగానికి శ్రీకారం
- సూక్ష్మ గురుత్వాకర్షణలో పిండాల అభివృద్ధిపై శాస్త్రవేత్తల అధ్యయనం
- ఇవి ల్యాబ్‌లో సృష్టించిన నమూనాలని, నిజమైన పిండాలు కాదని స్పష్టత
- భవిష్యత్ స్పేస్ కాలనీల కోసమే ఈ పరిశోధన అని వెల్లడి



మానవ భవిష్యత్తు, అంతరిక్ష పరిశోధనల చరిత్రలో చైనా ఒక కీలక ముందడుగు వేసింది. తొలిసారిగా మానవ కృత్రిమ పిండాలను అంతరిక్షంలోకి పంపి, వాటి అభివృద్ధిపై ఒక సంచలన ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. మే 10న లాంగ్ మార్చ్ 7 రాకెట్ ద్వారా ప్రయోగించిన తియాన్‌జౌ-10 మిషన్, ఈ కృత్రిమ పిండాలను తియాన్‌గాంగ్ స్పేస్ స్టేషన్‌కు విజయవంతంగా చేర్చింది. అంతరిక్ష కేంద్రంలో సూక్ష్మ గురుత్వాకర్షణ (మైక్రోగ్రావిటీ) వాతావరణంలో ఈ పిండాల నమూనాలు సుమారు 5 రోజుల పాటు అభివృద్ధి చెందాయి. అనంతరం, తదుపరి విశ్లేషణ కోసం వాటిని ప్రత్యేక పద్ధతిలో భద్రపరిచారు. ఇదే సమయంలో భూమిపై కూడా కొన్ని నమూనాలను పెంచి, అంతరిక్షంలోని వాటితో పోల్చి చూడనున్నారు. ఈ ప్రయోగంలో భాగంగా జెబ్రాఫిష్, ఎలుకల పిండాలను కూడా పంపారు. అయితే, ఇవి నిజమైన మానవ పిండాలు కావని చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ పరిశోధకులు స్పష్టం చేశారు. మానవ మూల కణాల నుంచి ప్రయోగశాలలో సృష్టించిన ఈ నమూనాలు, పిండం అభివృద్ధిలోని తొలి దశలను (సుమారు 14-21 రోజులు) మాత్రమే పోలి ఉంటాయని, ఇవి శిశువుగా మారే అవకాశం లేదని తేల్చి చెప్పారు. అంతరిక్షంలో ఉండే తీవ్రమైన రేడియేషన్, గురుత్వాకర్షణ లేకపోవడం వంటి పరిస్థితులు మానవ పునరుత్పత్తిపై ఎలాంటి ప్రభావం చూపుతాయో తెలుసుకోవడమే ఈ ప్రయోగం ముఖ్య ఉద్దేశం. భవిష్యత్తులో చంద్రుడు, అంగారకుడిపై మానవ కాలనీలు ఏర్పాటు చేయాలన్నా, సుదీర్ఘ అంతరిక్ష ప్రయాణాలు చేపట్టాలన్నా ఈ తరహా పరిశోధనలు అత్యంత కీలకం కానున్నాయి. ఈ ప్రయోగం ఫలితాలు, అంతరిక్షంలో మానవ మనుగడకు సంబంధించిన అనేక ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వగలవని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

# హిందూ మహాసముద్రంలో భారీ 'గ్రావిటీ హోల్'.. వీడిన మిస్టరీ!

- హిందూ మహాసముద్రంలో భారీ అగాధం రహస్యాన్ని ఛేదించిన శాస్త్రవేత్తలు
- భారతదేశానికి నైరుతి దిశలో 100 మీటర్ల మేర సముద్ర మట్టం తక్కువ
- భూమి మాంటిల్ పొరల నుంచి పైకి వస్తున్న వేడి పదార్థాలే కారణమని వెల్లడి
- పురాతన టెథిస్ సముద్రం ఫలకాల కదలికలే ఈ ప్రక్రియకు మూలమని గుర్తింపు
- దీనివల్ల ఎలాంటి ప్రమాదం లేదని స్పష్టం చేసిన నిపుణులు



హిందూ మహాసముద్రంలో, ముఖ్యంగా భారతదేశానికి నైరుతి దిశలో, ఓ భారీ 'గ్రావిటీ హోల్' ఉన్న విషయం చాలాకాలంగా శాస్త్రవేత్తలకు తెలుసు. ఇది నిజమైన గొయ్యి కాదు, గురుత్వాకర్షణ శక్తి చాలా బలహీనంగా ఉన్న ప్రాంతం. ఈ భౌగోళిక అద్భుతం వెనుక ఉన్న రహస్యాన్ని ఛేదించేందుకు జరిపిన పరిశోధనల్లో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. భూమి అంతర్భాగంలోని సంక్లిష్ట ప్రక్రియలే దీనికి కారణమని శాస్త్రవేత్తలు నిర్ధారించారు.

దాదాపు 30 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంతంలో, భూ గురుత్వాకర్షణ శక్తి సాధారణం కంటే చాలా తక్కువగా ఉంటుంది. దీని ఫలితంగా, ప్రపంచ సగటుతో పోలిస్తే ఇక్కడ సముద్ర మట్టం సుమారు 106 మీటర్ల వరకు లోతుగా ఉంటుంది. భూమి అంతర్భాగంలోని మాంటిల్ పొరల నుంచి పైకి వస్తున్న అత్యంత వేడి, తక్కువ సాంద్రత కలిగిన శిలాద్రవమే (ప్లూమ్స్) ఈ గురుత్వాకర్షణ వ్యత్యాసానికి కారణమని తాజా కంప్యూటర్ నమూనాలు తేల్చాయి.కోట్ల సంవత్సరాల క్రితం, భారత ఫలకం ఉత్తరం వైపు కదులుతున్నప్పుడు పురాతన 'టెథిస్' మహాసముద్రం మూసుకుపోయింది. ఈ క్రమంలో సముద్రపు ఫలకాలు భూమి లోపలికి చొచ్చుకుపోయి మాంటిల్ పొరలను తాకాయి. ఈ ఒత్తిడికి ఆఫ్రికా కింద ఉన్న భారీ ఉష్ణ ప్రాంతం (ఆఫ్రికన్ సూపర్ ప్లూమ్) నుంచి వేడి పదార్థాలు పైకి నెట్టబడి, భారత మహాసముద్రం కిందకు చేరాయి. ఈ తక్కువ సాంద్రత కలిగిన పదార్థాల వల్ల ఆ ప్రాంతంలో ద్రవ్యరాశి తగ్గి, గురుత్వాకర్షణ బలహీనపడింది.ఈ 'గ్రావిటీ హోల్' ఉనికిని తొలిసారిగా 1940లలో నౌకల ద్వారా గుర్తించగా, తర్వాత ఉపగ్రహాల ద్వారా నిర్ధారించారు. దీనివల్ల మానవులకు గానీ, నౌకాయానానికి గానీ ఎలాంటి ప్రమాదం లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయితే, భూమి అంతర్భాగ నిర్మాణం, టెక్టోనిక్ ప్లేట్ల కదలికలను అర్థం చేసుకోవడానికి, అలాగే ఉపగ్రహ నావిగేషన్ వ్యవస్థల కచ్చితత్వాన్ని మెరుగుపరచడానికి ఈ పరిశోధనలు ఎంతగానో ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు.

## తారుమారైన డెలివరీ బాయ్స్ సంపాదన.. పెట్రోల్ రేట్ల పెంపుతో రోజుకు రూ.500 కూడా మిగలట్లే!





నువ్విచ్చే 20, 30 వేల రూపాయల జీతం ఏంటీ బాసూ.. ఉదయం, సాయంత్రం సరదాగా డెలివరీలు చేసుకున్నా.. ర్యాపిడో, ఓలా వేసుకున్నా బిందాస్ గా ఆ డబ్బులు వస్తాయి కదా.. నిన్నా మొన్నటి వరకు ఓ వర్గం యూత్ ఆలోచన ఇలా ఉండేది. ఇప్పుడు పరిస్థితులు తారుమారు అయ్యాయి. పెట్రోల్, గ్యాస్ రేట్లు అమాంతం పెరగటంతో.. ఆ మేరకు హోటల్ బిల్లులు పెరిగాయి. ఈ క్రమంలోనే ఫుడ్ డెలివరీలు తగ్గాయి.. డెలివరీలు తగ్గటంతోపాటు ఇటీవల పెరిగిన పెట్రోల్ ధరలతో ఆదాయం ఢమాల్ అయ్యిందంట.. గతంలో వెయ్యి, 15 వందల రూపాయలు చూసినోళ్లు.. ఇప్పుడు 500 రూపాయలతోనే సరిపెట్టుకుంటున్నారంట.. పెరిగిన ధరలతో డెలివరీ బాయ్స్ కష్టాలపై కన్నీటి గాథలు ఇలా ఉన్నాయి. ఉదయం ఆరింటికి బండి స్టార్ట్ చేస్తే.. అర్ధరాత్రి ఒంటి గంటయినా ఇంజన్ ఆగుతుందో లేదో తెలియదు. ఎండైనా, వానైనా చేతిలో స్మార్ట్‌ఫోన్.. వెనుక ఒక పెద్ద డెలివరీ బ్యాగ్‌తో రోడ్లపై దూసుకుపోయే డెలివరీ బాయ్స్ జీవితాలు ఇప్పుడు ఒక అంతుచిక్కని సమస్యలతో సతమతం అవుతున్నాయి. ఆకలితో ఉన్నవాడికి వేడివేడి బిర్యానీని నిమిషాల్లో అందించే వీరికి.. రోజంతా కష్టపడితే కనీసం కుటుంబ పోషణకు సరిపడ్డా డబ్బులు మిగులుతున్నాయా? అంటే సమాధానం శూన్యమనే చెప్పాలి. ఒకప్పుడు లాభసాటిగా కనిపించిన ఈ ఆన్‌లైన్ డెలివరీ ఉద్యోగాలు, ఇప్పుడు పెరుగుతున్న పెట్రోల్ రేట్ల మధ్య నలిగిపోతున్నాయి.ఇటీవలే బెంగళూరులో పెట్రోల్ ధర లీటరుకు రూ.110 దాటడంతో నగరంలోని వందలాది మంది గిగ్ వర్కర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ పరిధిలో ప్రతిరోజూ 30 నుండి 35 డెలివరీలు చేసే రాజు అనే డెలివరీ ఏజెంట్ తన ఆవేదనను పంచుకున్నాడు. రోజూ 12 గంటలకు పైగా కష్టపడితే.. యాప్‌లో మాత్రం రూ.వెయ్యి నుండి రూ.15వందలు సంపాదించినట్లు చూపిస్తుంది. కానీ కంపెనీ కమీషన్లు పోగా చేతికి వచ్చేది రూ.500 మాత్రమేనని చెప్పారు. అంతకుముందు పెట్రోల్ ఖర్చు రూ.500 లోపు ఉండేదని.. కానీ ఇప్పుడు పెరుగుతున్న రేట్ల వల్ల ఆ పెట్రోల్ ఖర్చు పోను రోజు ముగిసేసరికి పట్టుమని 500 వందలు కూడా ఉండటం లేదన్నారు.

12-14 గంటలు రోజుకు పనిచేసినా ఇంత తక్కువ సంపాదనతో తమ జీవితాలు తారుమారు అయ్యాయని వాపోతున్నారు. ఈ సమస్యలపై కంపెనీ ప్రతినిధులను సంప్రదిద్దామన్నా వారికి ఎలాంటి దారి దొరకడం లేదు. ఆన్‌లైన్ అగ్రిగేటర్ ప్లాట్‌ఫారమ్‌లు కనీసం తమ సమస్యలను వినడానికి కూడా సిద్ధంగా లేవని కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. కర్ణాటక యాప్-బేస్డ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ఇనాయత్ అలీ మాట్లాడుతూ.. పెట్రోల్ ధరలు ఇంతలా పెరుగుతున్నా స్విగ్గీ, జొమాటో వంటి సంస్థలు కార్మికులను ఆదుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. తాము యూనియన్ తరపున త్వరలోనే క్విక్ డెలివరీ ప్లాట్‌ఫారమ్‌లన్నింటికీ లేఖలు పంపనున్నట్లు చెప్పారు. డెలివరీ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. 14 గంటలు పనిచేసినా నికరంగా రూ.500 కూడా మిగలని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ కంపెనీలు అనుసరిస్తున్న వ్యూహాలు కూడా డెలివరీ బాయ్స్‌ను దెబ్బతీస్తున్నాయి. మొదట్లో ఆఫర్లతో ఆకర్షించి.. ఆ తర్వాత పేఅవుట్స్ తగ్గించేస్తున్నారని, కొన్నిసార్లు ఒక డెలివరీకి రూ.10 కూడా రావడం లేదని అలీ ఆరోపించారు. దీనిపై ప్రశ్నిస్తే కస్టమర్ రేటింగ్స్ బాలేవు అంటూ కంపెనీలు తప్పించుకుంటున్నాయన్నారు. ఈ పెట్రోల్ కష్టాల నుంచి గట్టెక్కడానికి 24 ఏళ్ల యువకులు ఇప్పుడు ఎలక్ట్రిక్ వెహికల్స్ వైపు మొగ్గు చూపుతున్నారు. తన స్నేహితులు కొందరు ఇప్పటికే ఈవీ స్కూటర్లకు మారారని, రెండేళ్ల క్రితంతో పోలిస్తే ఇప్పుడు సంపాదన బాగా తగ్గిపోవడంతో సేవింగ్స్ పెంచుకోవడానికి ఇదొక్కటే మార్గమని భావిస్తున్నాడు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఈ డెలివరీ పేఅవుట్స్‌పై కఠినమైన నిబంధనలు తేవాలని గిగ్ వర్కర్స్ డిమాండ్ చేస్తున్నారు.

## మసాలా దోశ 150 రూపాయలు.. కామెడీ కాదు.. మిడిల్ క్లాస్ హోటల్‌లో ధర



ఒకప్పుడు ఇంట్లో వండటం కుదరకపోతే బయట తిందాంలే అనుకునే మధ్యతరగతి జీవి.. ఇప్పుడు హోటల్ మెట్లు ఎక్కాలంటేనే జేబులు తడుముకోవాల్సిన పరిస్థితి వస్తోంది. పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలు, నిత్యావసరాల మంటలతో ఇప్పటికే సగం చచ్చిన సామాన్యుడిపై.. ఇప్పుడు కర్ణాటక ప్రభుత్వ నిర్ణయం మరో పిడుగులా పడింది. బయటకెళ్లి ఒక ముద్ద తిని బతుకుదాం అనే మధ్యతరగతి ఆశలపై ఓ నిర్ణయం కుంపటిలా మారిపోయింది. ఇప్పటికే గ్యాస్, పెట్రోల్ రేట్ల పెంపుతో ధరలు పెంచిన హోటళ్లు ప్రభుత్వ నిర్ణయంతో మరోసారి వడ్డనకు సిద్ధం అవుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. కర్ణాటక ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల కనీస వేతనాలను భారీగా పెంచుతూ మే 22న నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే ప్రభుత్వ తీసుకున్న ఈ నిర్ణయం బెంగళూరుతో పాటు కర్ణాటకలోని హోటల్ యాజమాన్యాలకు పెద్ద షాక్ గా మారింది. పెరిగిన ఈ వేతనాల భారాన్ని తాము మోయలేమని.. ఖచ్చితంగా ఆ భారాన్ని కస్టమర్లపైనే వేస్తామని హోటల్ అసోసియేషన్లు తెగేసి చెబుతున్నాయి. దీంతో రానున్న రోజుల్లో హోటల్ తిండి ధరలు ఏకంగా 60 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నాయి.

కర్ణాటక స్టేట్ హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.కె. శెట్టి ఈ ధరల పెంపు ఎలా ఉండబోతోందో లెక్కలతో సహా వివరించారు. ప్రభుత్వం సూచించిన కొత్త వేతనాల రూల్స్ అమలులోకి వస్తే.. ప్రస్తుతం రూ.80కి దొరికే మసాలా దోశ రేటు ఏకంగా రూ.150 కి చేరుకుంటుందన్నారు. సామాన్యుడు కడుపునిండా తినే వెజిటేరియన్ మీల్స్ ధర రూ.150-200 నుండి ఏకంగా రూ.250-300 కి పెరుగుతుందట. ఇక ఆదివారం వస్తే మధ్యతరగతి ఇష్టంగా తినే బిర్యానీ ధర రూ.350 నుండి ఏకంగా రూ.500 తాకుతుందని లెక్కలు వివరించారు. చివరకు పేదవాడి టిఫిన్ అయిన ఒక ప్లేట్ ఇడ్లీ ధర కూడా ప్రస్తుతం ఉన్న రూ.50 నుండి రూ.80 అవ్వటం పక్కా అని చెప్పారు.

రాష్ట్రంలో దాదాపు 60 వేల హోటళ్లు ఉండగా.. ప్రభుత్వం కొత్త విధానంలో కార్మికులను నైపుణ్యం ఆధారంగా నాలుగు వర్గాలుగా విభజించింది. బెంగళూరు లాంటి జోన్-1 పరిధిలో నైపుణ్యం లేని సాధారణ కార్మికుడి కనీస నెలవారీ వేతనాన్ని రూ.19వేల నుండి రూ.23వేల 376కి పెంచారు. సెమీ-స్కిల్డ్‌కు రూ.25వేల 714, స్కిల్డ్ వర్కర్‌కు రూ.28వేల 285, అలాగే హైలీ స్కిల్డ్ వర్కర్‌కు రూ.31వేల 114 గా వేతనాలు ఖరారు చేశారు.ప్రభుత్వం జీతం రూ.23వేల 376 గా నిర్ణయిస్తే.. ఈఎస్ఐ, పీఎఫ్ లతో పాటు వారికి ఇచ్చే ఉచిత వసతి, భోజనం అన్నీ కలుపుకుని హోటల్ యజమానికి ఒక్కో వర్కర్ మీద నెలకు రూ.36వేల వరకు ఖర్చవుతుందన్నారు బృహత్ బెంగళూరు హోటల్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.సి. రావు. ఇప్పటికే కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధర కేవలం కొన్ని నెలల్లోనే రూ.3వేల152కి పెరగగా.. మరోవైపు సోనా మసూరి బియ్యం కేజీపై రూ.5, జీరా రైస్ కేజీపై రూ.10 పెరిగాయని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో రేట్లు పెంచడం మినహా తమకు వేరే దారి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.హోటల్ రంగం ఇతర పరిశ్రమల లాంటిది కాదని.. ఇక్కడ కార్మికులకు జీతంతో పాటు తిండి, బట్టలు, వసతి కూడా హోటల్ యజమానులే చూసుకుంటారని.. ఈ వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా కర్ణాటక ప్రభుత్వం జీతాలు పెంచిందని వాపోతున్నారు. మొత్తానికి ప్రభుత్వ నిర్ణయం కార్మికులకు మేలు చేసినట్లు కనిపిస్తున్నా.. దాని వల్ల హోటల్ ఫుడ్ కాస్ట్ పెరిగి.. చివరికి మధ్యతరగతి ప్రజల జేబులకే చిల్లు పడనుంది.

## ఇదెక్కడి మార్కెటింగ్ ఐడియారా బాబు: సేల్స్ చూసి సీఈఓ మైండ్ బ్లాంక్




డిజిటల్ మార్కెటింగ్ అనగానే ప్రతి ఒక్కరికీ గుర్తొచ్చేవి గూగుల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ యాడ్స్. ప్రస్తుత రోజుల్లో వీటిలో యాడ్స్ ఇవ్వాలంటే భారీ బడ్జెట్ వెచ్చించాల్సి వస్తోంది. సరిగ్గా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొన్న ఒక ముంబై మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, అందరూ నడిచే రొటీన్ బాటను వదిలి ఎవరూ ఊహించని ఒక క్రేజీ ప్రయోగం చేశారు. మెటా, గూగుల్ యాడ్స్ ఖరీదుగా మారటంతో ఏకంగా అడల్ట్ వెబ్‌సైట్లలో తమ కంపెనీ ఉత్పత్తుల ప్రకటనలు ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. మొదటి ప్రయత్నంలో దెబ్బతిన్నా.. ఆ తర్వాత చేసిన ఒక చిన్న మార్పుతో ఊహించని స్థాయిలో అమ్మకాలను సాధించి డిజిటల్ మార్కెటింగ్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా నిలిచారు.

ఒక ప్రముఖ మార్కెటింగ్ సంస్థలో అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్న లక్ష్య ఎస్, తాను గతంలో ఒక హెల్త్ సప్లిమెంట్స్ బ్రాండ్‌కు తాత్కాలిక సీఈఓగా ఉన్నప్పుడు ఈ వినూత్న ప్రయోగాన్ని అమలు చేశారు. ఆ సమయంలో గూగుల్, మెటా ప్లాట్‌ఫారమ్‌లలో ప్రతి వెయ్యి ఇంప్రెషన్లకు రూ.300 నుండి రూ.500 వరకు ఖర్చవుతుండేదట. ఈ ప్రకటనల వ్యయం రోజురోజుకూ భారంగా మారుతుండటంతో.. తక్కువ బడ్జెట్‌లో ఎక్కువ మందిని చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాల కోసం వెతికారు. ఈ క్రమంలోనే అడల్ట్ వెబ్‌సైట్లలో యాడ్స్ ఇవ్వడం చాలా చౌక అని గుర్తించాడు. అక్కడ కేవలం 9 పైసలకే వెయ్యి ఇంప్రెషన్లు లభించడంతో వెంటనే ప్లాన్ అమలు చేశాడు. అడల్ట్ వెబ్‌సైట్లను చూసేవారిలో మెజారిటీ పురుషులే ఉంటారు కాబట్టి.. లైంగిక సామర్థ్యాన్ని పెంచే శిలాజిత్ సప్లిమెంట్‌ను ప్రమోట్ చేయాలని లక్ష్య టీమ్ భావించింది. కంటెంట్‌కు సరిపోయే ఆడియన్స్ అక్కడే ఉంటారనే అంచనాతో ప్రకటనలు ప్రారంభించారు. ఊహించినట్లుగానే ఈ యాడ్స్‌కు భారీ స్థాయిలో రీచ్, ట్రాఫిక్, క్లిక్స్ వచ్చాయి. కానీ చిత్రంగా ఒక్క ఆర్డర్ కూడా రాలేదు. క్లిక్స్ వస్తున్నా అమ్మకాలు జరగకపోవడంతో ఆలోచనలో పడ్డారు. కేవలం వయసు, జెండర్ వంటి డెమోగ్రాఫిక్ వివరాలను చూసి ప్రకటనలు ఇస్తే సరిపోదని, ఆ సమయంలో వినియోగదారుడి మానసిక స్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలని వారికి జ్ఞానోదయం అయిందట.

వెబ్‌సైట్ డేటాను నిశితంగా పరిశీలించినప్పుడు.. నెటిజన్లు అర్ధరాత్రి వేళల్లో ఈ సైట్లను ఎక్కువగా విజిట్ చేస్తున్నట్లు తేలింది. ఆ సమయంలో వారు ఏదో సామర్థ్య ప్రదర్శన మూడ్‌లో కాకుండా.. తీవ్రమైన అలసటతో ఉంటారని గ్రహించారు. వెంటనే తమ వ్యూహాన్ని మార్చి.. శిలాజిత్ యాడ్స్ తీసేసి, నిద్రలేమి సమస్యను దూరం చేసే స్లీప్ సప్లిమెంట్స్ యాడ్స్ ప్రదర్శించారు. ఈ చిన్న మార్పు అద్భుతమైన ఫలితాలను ఇచ్చింది. అదే రేటుకు, అదే స్థాయిలో వచ్చిన ట్రాఫిక్ ఈసారి భారీగా ఆర్డర్లుగా మారడం ప్రారంభమైంది. వినియోగదారుల అలసటను, వారి మానసిక స్థితిని సరిగ్గా పట్టుకోవడం వల్లే ఈ సేల్స్ సాధ్యమయ్యాయని సదరు సీఈఓ తన అనుభవాన్ని పంచుకున్నారు.

ఈ క్రేజీ ప్రయోగం వల్ల తక్కువ ఖర్చుతో అమ్మకాలు పెరగడమే కాకుండా.. బ్రాండ్ రీకాల్ వాల్యూ కూడా పెరిగింది. యాడ్‌పై క్లిక్ చేయని వారు కూడా ఆ తర్వాత గూగుల్‌లో వెతికి మరీ ప్రొడక్ట్ కొన్నారట. అయితే ఇలాంటి వెబ్‌సైట్లలో యాడ్స్ ఇవ్వడం చట్టబద్ధమేనా అని లింక్డ్‌ఇన్‌లో కొందరు ప్రశ్నించగా.. తాము ప్రదర్శించినవి చట్టబద్ధమైన హెల్త్ ప్రొడక్ట్స్ అని, యాడ్ క్రియేటివ్స్ ఎక్కడా అశ్లీలంగా లేవని లక్ష్య స్పష్టం చేశారు. కేవలం వినియోగదారుల గణాంకాలను మాత్రమే కాకుండా, ప్రకటన చూసే సమయానికి వారి ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకుంటే ఎలాంటి వింత ప్రయోగాలైనా అద్భుతాలు సృష్టిస్తాయని ఈ స్టోరీ నిరూపించింది.

# రోజూ 2 లేదా 3 కప్పుల కాఫీ తాగితే డిప్రెషన్ తగ్గుతుంది.. సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి



జశీటటవవ । ప్రతిరోజూ కాఫీ తాగడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలిగిస్తుందని ఇప్పటికే పలు అధ్యయనాలు సూచించాయి. స్ట్రోక్, టైప్-2 డయాబెటిస్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో కాఫీ సహాయపడుతుందని చెబుతున్నారు. అయితే ఎంత వరకు తాగితే మంచిది? అనే సందేహం చాలామందిలో ఉంటుంది. ఏదైనా పరిమితి దాటితే దుష్ప్రభావాలు తప్పవు. ఇటీవల జరిగిన ఒక భారీ స్థాయి అధ్యయనం ప్రకారం, రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగడం ఆందోళన (ఆంక్షైటీ), డిప్రెషన్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని తేలింది. ఖీబఋఖఅ ఖఅఅజవతీంఈఎ కి చెందిన పరిశోధకులు 4.61 లక్షలకుపైగా ఆరోగ్యవంతుల డేటాను విశ్లేషించారు. వీరిని సగటున 13.4 సంవత్సరాల పాటు పరిశీలించారు. ఈ అధ్యయనం జీశీబతీఋఖ్రీ శీట౯ాటటవషఃఅజవ ణఅంశీతీఎవతీంలో ప్రచురితమైంది. ఇందులో కాఫీ వినియోగం, మానసిక ఆరోగ్యానికి మధ్య జీ-ఆకార సంబంధం ఉందని తేలింది. అంటే మితమైన మోతాదులో కాఫీ తాగినవారికి అత్యధిక ప్రయోజనం కనిపించినట్లు స్పష్టమైంది.

### తగ్గిన ఆందోళన, డిప్రెషన్ ప్రమాదం..

రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగినవారిలో ఆందోళన, డిప్రెషన్ ప్రమాదం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. కాఫీ తాగని వారితో పోలిస్తే రోజుకు మూడు కప్పుల కంటే ఎక్కువ తాగిన వారిలో కూడా రిస్క్ తక్కువగా ఉంది. అయితే మూడు కప్పుల కంటే ఎక్కువ తాగడం వల్ల ఇతర అదనపు ప్రయోజనం ఏమీ కనిపించలేదు. అలాగే డీకాఫ్ కాఫీ (కెఫీన్ లేకుండా) తీసుకున్నవారిలో ఈ రక్షణాత్మక ప్రభావం కనిపించలేదు. దీంతో కెఫీన్ కీలక పాత్ర పోషిస్తుందని పరిశోధకులు భావిస్తున్నారు. పరిశోధకుల ప్రకారం కెఫీన్‌లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు గట్ (జీర్ణ వ్యవస్థ) ఆరోగ్యంపై ప్రభావం, న్యూరోట్రాన్స్‌మిటర్లపై ప్రభావం వంటి అంశాలు మూడ్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. దీంతో ఒత్తిడి తగ్గుతుంది.

### భారంగా మారుతున్న మానసిక ఆరోగ్య సమస్యలు..

అయితే ఈ అధ్యయనం కారణ-ఫలిత సంబంధాన్ని (ఛబంవ ఖఅం వటటవష్) పూర్తిగా నిరూపించలేదని కూడా వారు స్పష్టం చేశారు. మెదడు పనితీరును నేరుగా కొలవలేదు. గత దశాబ్దంలో మానసిక ఆరోగ్య సమస్యలు ప్రపంచవ్యాప్తంగా పెద్ద భారం అవుతున్నాయని పరిశోధకులు పేర్కొన్నారు. అందుకే జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులు వంటి నివారణ చర్యలు అవసరమని వారు సూచిస్తున్నారు.

# గ్లోకోమా లక్షణాలు ఇవే.. ముందుగా స్పందించకపోతే శాశ్వత అంధత్వం వచ్చే అవకాశం



గ్లోకోమా ప్రపంచవ్యాప్తంగా శాశ్వత అంధత్వానికి ప్రధాన కారణాలలో ఒకటిగా నిలుస్తోంది. ప్రపంచంలో 80 మిలియన్లకు పైగా ప్రజలను ఇది ప్రభావితం చేస్తోంది. ముఖ్యంగా భారతదేశంలో గ్లోకోమా రోగులలో దాదాపు 90 శాతం మందికి ఇది ఉన్నట్లు కూడా తెలియకపోవడం ఆందోళనకర విషయంగా మారింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం దృష్టి లోపాలలో దాదాపు 80 శాతం వరకు సరైన సమయంలో గుర్తిస్తే నివారించవచ్చు లేదా చికిత్స చేయవచ్చు. కానీ లక్షణాలు ఎక్కువగా కనిపించకపోవడం వల్ల చాలామంది తీవ్రమైన దృష్టి నష్టం జరిగిన తర్వాతే వైద్యులను సంప్రదిస్తున్నారు. గ్లోకోమా ఒకే ఒక్క వ్యాధి కాదు. ఇది కళ్లలోని ఆప్టిక్ నర్వ్‌ను (కంటి నుండి మెదడుకు సమాచారాన్ని పంపించే నాడి) ప్రభావితం చేసే వ్యాధుల సమూహం. సాధారణంగా కంటి లోపల ఒత్తిడి పెరగడం లేదా నాడికి సరైన రక్తప్రసరణ లేకపోవడం వల్ల ఈ నాడి క్రమంగా దెబ్బతింటుంది. వయస్సు పెరగడం ఒక ముఖ్యమైన ప్రమాద కారకం అయినప్పటికీ, శిశువులు, పిల్లలు, యువతలో కూడా ఈ వ్యాధి కనిపించే అవకాశం ఉంది.

### మసక దృష్టి..

గ్లోకోమా ప్రారంభ దశలో కనిపించే ముఖ్య హెచ్చరికలలో ఒకటి మసక దృష్టి. కంటిలో ఒత్తిడి పెరగడం వల్ల స్పష్టంగా కనిపించకుండా ఉండటం జరుగుతుంది. విశ్రాంతి తీసుకున్నా లేదా కళ్లద్దాలు మార్చుకున్నా మసక దృష్టి తగ్గకపోతే, వెంటనే కంటి నిపుణుడిని సంప్రదించడం అవసరం. ఇంకో ముఖ్య లక్షణం కాంతుల చుట్టూ వలయాలు కనిపించడం. ముఖ్యంగా రాత్రి సమయంలో లైట్ల చుట్టూ హాలోస్ కనిపించడం గ్లోకోమాకు సంకేతంగా భావించాలి. ఇది కంటి ఒత్తిడిలో మార్పులను సూచిస్తుంది, డ్రైవింగ్ వంటి పనుల్లో ఇబ్బందులను కలిగిస్తుంది. తలనొప్పులు కూడా గ్లోకోమాతో సంబంధం ఉండే అవకాశాలు ఉంటాయి. కంటిలో ఒత్తిడి పెరగడం వల్ల తరచుగా తలనొప్పి వస్తుంది. ఈ నొప్పి కొన్నిసార్లు స్వల్పంగా ఉండొచ్చు, కానీ కాలక్రమేణా తీవ్రంగా మారుతుంది.

### టన్నెల్ విజన్ మార్పు..

తలనొప్పితో పాటు దృష్టి మార్పులు లేదా కంటి అసౌకర్యం ఉంటే నిర్లక్ష్యం చేయకూడదు. కొన్ని రకాల గ్లోకోమాలో, ముఖ్యంగా యాంగిల్-క్లోజర్ గ్లోకోమాలో, కంటి నొప్పి తీవ్రంగా ఉంటుంది. ఇది గుచ్చినట్లుగా లేదా మంటగా అనిపిస్తుంది. ఇలాంటి తీవ్రమైన నొప్పి ఉంటే వెంటనే వైద్య సహాయం తీసుకోవడం అత్యవసరం. వ్యాధి ముందుకు సాగుతున్న కొద్దీ పక్కదృష్టి తగ్గిపోవడం కూడా గమనిస్తారు. దీనిని టన్నెల్ విజన్ అని పిలుస్తారు. దృష్టి పరిధి క్రమంగా కుచించుకుపోతూ చివరికి పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం ఉంటుంది.

### వైద్య పరీక్షలు చేయించుకోవాలి..

40 సంవత్సరాల పైబడినవారు, డయాబెటిస్ ఉన్నవారు, అధిక మైయోపియా ఉన్నవారు లేదా కుటుంబంలో గ్లోకోమా చరిత్ర ఉన్నవారు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలి. కంటి ఒత్తిడి కొలత, ఆప్టిక్ నర్వ్ పరీక్షలు వంటి సమగ్ర పరీక్షలు చేయించడం ద్వారా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు. త్వరగా గుర్తించడం ద్వారా చూపును కాపాడుకోవడం సాధ్యమవుతుంది. భారతదేశంలో అంధత్వాన్ని తగ్గించడానికి సమగ్ర చర్యలు అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో కంటి పరీక్షలను అందుబాటులోకి తీసుకురావడం, కంటి వైద్య శిబిరాలు, మొబైల్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం ముఖ్యం. అలాగే కటారాక్ట్, గ్లోకోమా, డయాబెటిక్ రెటినోపతి వంటి వ్యాధులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి. తక్కువ ఖర్చుతో చికిత్సలు, కళ్లద్దాలు వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజల కంటి ఆరోగ్యాన్ని రక్షించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# ఉసిరి రసం, గోధుమ గడ్డి రసం.. రెండింట్లో లివర్ ఆరోగ్యానికి ఏది ఎక్కువ మేలు చేస్తుంది..?





దేశంలో ప్రతి ముగ్గురిలో ఒకరికి నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ సమస్య ఉన్నట్లు అంచనా. బయటకు సన్నగా కనిపించినప్పటికీ, అంతర్గతంగా అవయవాల చుట్టూ కొవ్వు పేరుకుపోవడం దీనికి ప్రధాన కారణం. అధిక కార్బొహైడ్రేట్లు, కూర్చునే జీవనశైలి, ఒత్తిడి.. ఇవన్నీ లివర్ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఈ పరిస్థితిలో సరైన ఆహారపు అలవాట్లు ఎంతో ముఖ్యమవుతాయి. లివర్ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ఆహారాల్లో ఉసిరి రసం, గోధుమ గడ్డి రసం రెండూ శక్తివంతమైన పానీయాలు అని చెప్పవచ్చు. వీటి పోషక విలువలు, ప్రయోజనాలు భిన్నంగా ఉన్నప్పటికీ, ఫ్యాటీ లివర్ సమస్యను నియంత్రించడంలో రెండూ కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

### ఉసిరి రసం..

ఉసిరి రసం లివర్ ఆరోగ్యానికి బలమైన సహాయకారిగా పనిచేస్తుంది. ఇది విటమిన్ సి ని సమృద్ధిగా కలిగి ఉంటుంది. నారింజ కంటే దాదాపు 20 రెట్లు ఎక్కువగా ఆ విటమిన్ ఉంటుంది. అలాగే టానిన్స్ వంటి ప్రత్యేక సమ్మేళనాలు లివర్‌లో హానికర పదార్థాలు పేరుకుపోవడాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. జీశీబతీఋఖ్రీ శీట వీవఎఅఎఆఅఋఖ్రీ ఖీశీశీంలో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం, ఉసిరి ఎక్స్‌ట్రాక్ట్ చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిసరైడ్లను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇక గోధుమ గడ్డి రసాన్ని గ్రీన్ బ్లడ్ గా పిలుస్తారు. ఇందులో సుమారు 70 శాతం క్లోరోఫిల్ ఉండటం వల్ల ఇది శరీరాన్ని ఆల్కలైన్ స్థితిలో ఉంచడంలో సహాయపడుతుంది. ×త్వతీఅఫ్అశీఋఖ్రీ జీశీబతీఋఖ్రీ శీట జష్ట్రవఎఅఎఋఖ్రీ ౯బఎఅవంలోని పరిశీలనల ప్రకారం, దీన్ని క్రమం తప్పకుండా తీసుకుంటే లివర్ ఎంజైమ్‌ల స్థాయిలను సమతుల్యం చేయవచ్చు. ఇవి లివర్ ఇన్‌ఫ్లమేషన్ (వాపు)కు సూచికలు.

### గోధుమగడ్డి రసం..

ఉసిరి రసం వల్ల లిపిడ్ నియంత్రణ మెరుగుపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఫ్రీ రాడికల్స్‌ను నిరోధించి లివర్ కణాల నష్టాన్ని తగ్గిస్తుంది. అందుబాటులో సులభంగా లభించటం వల్ల దీన్ని దీర్ఘకాలిక అలవాటుగా మార్చుకోవచ్చు.

గోధుమ గడ్డి రసం కణ స్థాయిలో డిటాక్సిఫికేషన్‌కు సహాయపడుతుంది. క్లోరోఫిల్ అధికంగా ఉండటం వల్ల శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపడంలో సహకరిస్తుంది. అలాగే లివర్ ఎంజైమ్‌లను నియంత్రించి ఇన్‌ఫ్లమేషన్ ను తగ్గిస్తుంది. రక్తంలో హిమోగ్లోబిన్ ను పెంచి ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరుస్తుంది. దీనిలోని బయో ఫ్లేవనాయిడ్స్ రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

### ఏది ఉత్తమం..

ఈ రెండింటిలో ఏది మంచిదంటే, ఉసిరి రసం ఫ్యాటీ లివర్ నియంత్రణలో ఎక్కువగా ప్రభావవంతమని పరిశోధనలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా లివర్‌లో కొవ్వు తగ్గించడంలో ఇది కొంత మెరుగైన ఫలితాలు ఇస్తుంది. అయితే మరింత సమగ్ర ప్రయోజనం కోసం, ఆరోగ్యవంతులైన వ్యక్తులు ఉదయం ఖాళీ కడుపుతో 15 మి.లీ ఉసిరి రసం, 15 మి.లీ గోధుమ గడ్డి రసం కలిపి గోరువెచ్చని నీటితో తీసుకోవచ్చు. అయితే ఏదైనా కొత్త ఆహారాన్ని రోజువారీ అలవాటుగా మార్చుకునే ముందు, వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవడం అవసరం. నియమిత ఆహారం, వ్యాయామం, సమతుల జీవనశైలి కలిపి లివర్ ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు

## RCB vs GT మధ్య హైవోల్టేజ్ పోరు.. హెడ్ టు హెడ్ రికార్డులు, పిచ్ రిపోర్ట్ ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 ఫైట్ ఇప్పుడు నెక్స్ట్ లెవెల్‌కు చేరుకుంది. ఇవాళ ధర్మశాల వేదికగా జరిగే క్వాలిఫైయర్-1 మ్యాచ్‌లో టేబుల్ టాపర్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB) వర్సెస్ గుజరాత్ టైటాన్స్ (GT) జట్లు ఫైనల్ బెర్త్ కోసం కుస్తీ పట్టబోతున్నాయి. ఐపీఎల్ లో ఇప్పటి వరకు ఈ రెండు జట్లు 8 సార్లు పోటీ పడ్డాయి.

**హెడ్ టు హెడ్ రికార్డులు:**

గుజరాత్ టైటాన్స్ జట్టు 2022లో ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇచ్చినప్పటి నుంచి గీ రెండు జట్ల మధ్య పంచాయితీ మస్తు రసవత్తరంగా కొనసాగుతాంది. ఒకరిపై ఒకరు గెలవడానికి ఇరు జట్లు కొట్లాడినాయి. గత రికార్డులని ఒకసారి చూస్తే ఈ రెండు టీమ్‌ల బలాబలాలు మస్తు క్రాక్ ఉన్నాయి. ఇప్పటి వరకు ఆడిన 8 మ్యాచ్‌లలో ఆర్‌సీబీ 4 గెలిస్తే, గుజరాత్ కూడా 4 మ్యాచ్‌లలోనే విజయం సాధించడం విశేషం. ఆర్‌సీబీ టీమ్ బ్యాటింగ్ డెప్త్‌తో అగ్రెసివ్‌గా దూసుకుపోతుంటే.. గుజరాత్ మాత్రం పక్కా ప్లానింగ్‌తో బౌలింగ్ బ్యాలెన్స్ మెయింటైన్ చేస్తూ కంట్రోల్డ్‌గా ఆడుతుంది. కాగా ఇవాళ ధర్మశాలలో ఆర్‌సీబీ అగ్రెసివ్ బ్యాటింగ్‌కు, గుజరాత్ కంట్రోల్డ్ బౌలింగ్‌కు మధ్య అస్సలైన యుద్ధం జరగబోతుంది.

**పిచ్ రిపోర్ట్:**

ధర్మశాలలోని హెచ్‌పీసీఏ (HPCA) స్టేడియం పిచ్ సాధారణంగా ఫాస్ట్ అవుట్‌ఫీల్డ్, మంచి బౌన్స్‌తో బ్యాటింగ్‌కు మస్తు అనుకూలిస్తది. కానీ, ఫ్లడ్‌లైట్ల వెలుతురులో కొత్త బంతితో పేస్ బౌలర్లు మొదట్లో కొంచెం స్వింగ్ చేసి వికెట్లు పడగొట్టే ఛాన్స్ కూడా ఉంది. వాతావరణం

అయితే క్లియర్‌గానే ఉండేటట్టు కనిపిస్తుంది కానీ.. రాత్రి గడిచేకొద్దీ మంచు (ఐవష) ప్రభావం చూపే అవకాశం గట్టిగా ఉంది. ఇది సెకండ్ ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేసేటోళ్లకు కొంచెం తిప్పలు పెట్టే ముచ్చటే. ఓవరాల్‌గా చూస్తే మాత్రం ఇటు బ్యాట్‌కు, అటు బౌలింగ్ మధ్య గట్టి పోటీ ఉండబోతుంది.

# ఇన్‌స్టా నుంచి 200 పోస్టులు డిలీట్.. కోహ్లీతో రీల్ కూడా మాయం.. అర్ష్‌దీప్‌కు ఏమైంది?

- ప్రకటనలు, కుటుంబ చిత్రాలు మినహా మిగతావన్నీ తొలగింపు
- విరాట్ కోహ్లీతో చేసిన వైరల్ రీల్ కూడా డిలీట్
- ఇటీవలి వివాదాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఊహాగానాలు
- ఐపీఎల్‌లో వైఫల్యం, విమర్శలతోనే సోషల్ మీడియాకు దూరమా?



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా యువ పేసర్, పంజాబ్ కింగ్స్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి దాదాపు 200 పోస్టులు, రీల్స్‌ను ఒక్కసారిగా తొలగించి అభిమానులకు షాకిచ్చాడు. ఈ డిజిటల్ ప్రక్షాళన తర్వాత అతని ప్రొఫైల్‌లో కేవలం 44 పోస్టులు మాత్రమే మిగిలాయి. వీటిలో ఎక్కువ శాతం కుటుంబ చిత్రాలు, వాణిజ్య ప్రకటనలు, పెయిడ్ పార్ట్‌నర్‌షిప్ పోస్టులే ఉన్నాయి.ఛాంపియన్స్ ట్రోఫీ 2025 వేడుకల సందర్భంగా విరాట్ కోహ్లీతో చేసిన వైరల్ రీల్‌తో పాటు అనేక వ్యక్తిగత పోస్టులు కూడా అదృశ్యమయ్యాయి. అయితే, ఐపీఎల్ ఫ్రాంచైజీ పంజాబ్ కింగ్స్‌కు సంబంధించిన అన్ని పోస్టులను తొలగించాడంటూ వచ్చిన వార్తల్లో నిజం లేదు. పంజాబ్ జట్టు ఫొటోతో ఉన్న 'సబర్. షుకర్. పంజాబ్' అనే క్యాప్షన్ గల పోస్ట్ ఇంకా కనిపిస్తోంది. అయితే, ఈ చర్య వెనుక వ్యక్తిగత రీబ్రాండింగ్ ప్రయత్నం ఉందా? లేక ఇటీవలి వివాదాల నుంచి దూరంగా ఉండేందుకే ఇలా చేశాడా? అనే దానిపై తీవ్రమైన చర్చ జరుగుతోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో 27 ఏళ్ల అర్ష్‌దీప్ ప్రదర్శన అంతగా ఆకట్టుకోలేదు. 14 మ్యాచ్‌ల్లో 14 వికెట్లతో పంజాబ్ తరఫున టాప్ వికెట్ టేకర్‌గా నిలిచినప్పటికీ, జట్టు ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయింది. ఇదిలా ఉంటే.. ముంబై ఇండియన్స్ బ్యాటర్ తిలక్ వర్మను ఉద్దేశించి జాతి వివక్ష వ్యాఖ్యలు చేశాడనే ఆరోపణలు తీవ్ర దుమారం రేపాయి. అలాగే, అతని వ్లాగ్‌లో యుజ్వేంద్ర చాహల్ ఈ-సిగరెట్ తాగుతున్నట్లు కనిపించడం కూడా వివాదాస్పదమైంది. ఈ పరిణామాల తర్వాతే అతను సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఐపీఎల్ చరిత్ర అదే చెబుతోంది.. క్వాలిఫైయర్ 1 గెలిస్తే ట్రోఫీ ఖాయం!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ ప్లేఆఫ్స్ దశకు చేరుకోవడంతో అసలైన ఉత్కంఠ మొదలైంది. అయితే, గత కొన్నేళ్లుగా ఐపీఎల్‌లో ఓ ఆసక్తికరమైన సెంటిమెంట్ బలంగా కొనసాగుతోంది. అదేంటంటే.. క్వాలిఫైయర్ 1లో గెలిచిన జట్టే దాదాపుగా టైటిల్ విజేతగా నిలవడం. ఈ గణాంకాలు ఇప్పుడు జరగబోయే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ మధ్య క్వాలిఫైయర్ 1 మ్యాచ్‌పై అంచనాలను భారీగా పెంచుతున్నాయి.

**గణాంకాలు ఏం చెబుతున్నాయి?**

2008లో ప్రారంభమైన ఐపీఎల్ చరిత్రలో ఈ సెంటిమెంట్‌కు బలమైన ఆధారం ఉంది. ముఖ్యంగా 2011 నుంచి ప్లేఆఫ్స్ విధానం అమల్లోకి వచ్చాక, ఇప్పటివరకు జరిగిన 15 సీజన్లలో ఏకంగా 12 సార్లు క్వాలిఫైయర్ 1లో విజయం సాధించిన జట్లే ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడాయి. అంటే.. దాదాపు 80శాతం సందర్భాల్లో ఇదే ఫలితం పునరావృతమైంది. ఇది ఈ మ్యాచ్ ప్రాధాన్యతను స్పష్టంగా తెలియజేస్తోంది.




ఇక ఇటీవలి చరిత్రను చూస్తే, ఈ నమ్మకం మరింత బలపడుతోంది. 2018 నుంచి 2025 వరకు గత ఎనిమిది సీజన్లలోనూ క్వాలిఫైయర్ 1లో గెలిచిన జట్టే ఛాంపియన్‌గా నిలవడం ఒక ఆనవాయితీగా మారింది. 2018లో చెన్నై సూపర్ కింగ్స్ మొదలుకొని, 2019, 2020లో ముంబై ఇండియన్స్, 2021లో సీఎస్‌కే, 2022లో గుజరాత్ టైటాన్స్, 2023లో మళ్లీ సీఎస్‌కే, 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్, గత ఏడాది (2025) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు... ఇలా ప్రతీసారి క్వాలిఫైయర్ 1 విజేతలే టైటిల్ గెలుచుకున్నారు.

**ఈ ఏడాది ఏం జరగనుంది?**

ఈ నేపథ్యంలో ఈ ఏడాది జరగనున్న క్వాలిఫైయర్ 1 పోరు అత్యంత కీలకంగా మారింది. నేడు ఈ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ తలపడనున్నాయి. ఈ సెంటిమెంట్ ప్రకారం ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టుకే టైటిల్ గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. మరోవైపు ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ పోటీ పడుతున్నాయి. మరి గత ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న ఆనవాయతీ ఈసారీ రిపీట్ అవుతుందా? లేక ఎలిమినేటర్ నుంచి వచ్చే జట్టు ఏదైనా అద్భుతం చేసి చరిత్రను తిరగరాస్తుందా? అనేది వేచి చూడాలి.



మృణాల్ ఠాకూర్ సేజ్-గ్రీన్ శారీ ఫోటోషూట్ లో రీగల్ గాంభీర్యాన్ని ప్రసరింప జేశాడు

# రామ్ చరణ్ తో ఒక్క సాంగ్.. జాన్వీ కపూర్ చెప్పిన క్రేజీ వెయిట్ లాస్ సీక్రెట్!




బెంగళూరులో జరిగిన 'పెద్ది' సినిమా ఈవెంట్ లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో పాటు హీరోయిన్ జాన్వీ కపూర్ కూడా స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. ఈ జూన్ 4న సినిమా థియేటర్లలోకి రాబోతున్న తరుణంలో, కర్ణాటక ప్రమోషన్స్ లో జాన్వీ పంచుకున్న కొన్ని విషయాలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా తన డ్యాన్స్ ఎక్స్ పీరియన్స్ బెంగళూరు ఫుడ్ గురించి ఆమె మాట్లాడిన తీరు అక్కడి ఆడియన్స్ ను బాగా ఆకట్టుకుంది.

ఈవెంట్ లో యాంకర్ జాన్వీ కపూర్ ను ఆమె ఫిట్నెస్ డైట్ సీక్రెట్ గురించి ఒక ప్రశ్న అడిగింది. దానికి జాన్వీ నవ్వుతూ చాలా ఇంట్రెస్టింగ్ సమాధానం ఇచ్చింది. "నాకు తెలిసిన బెస్ట్ వెయిట్ లాస్ టిప్ ఏంటో తెలుసా.. రామ్ చరణ్ సర్ తో కలిసి ఒక్క పాటలో డ్యాన్స్ చేయండి. కేవలం నాలుగు రోజుల్లోనే మీరంతా చాలా స్లిమ్ గా మారిపోతారు" అంటూ ఒక క్రేజీ సీక్రెట్ ను బయటపెట్టింది. చరణ్ పక్కన డ్యాన్స్ చేయాలంటే ఎంత ఎనర్జీ ఉండాలో, ఆయన స్పీడ్ అందుకోవడం ఎంత కష్టమో జాన్వీ మాటల్లోనే క్లారిటీ వచ్చేసింది. జాన్వీ మాట్లాడుతూ.. "ఈ సినిమాలో చరణ్ సర్ తో పాటు లీడ్ డ్యాన్సర్లు, చివరకు బ్యాక్ గ్రౌండ్ డ్యాన్సర్లు కూడా మూడు నాలుగు రోజుల షూటింగ్ కే బాగా సన్నబడిపోయారు. అంతటి హై ఎనర్జీ ఉన్న సాంగ్స్ ఈ సినిమాలో ఉన్నాయి" అని వెల్లడించింది. చరణ్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడం తన కెరీర్ లోనే వన్ ఆఫ్ ది బెస్ట్ మూమెంట్ అని, జూన్ 4న థియేటర్లలో ఆ సాంగ్స్ చూసి ఆడియన్స్ కచ్చితంగా ఎంజాయ్ చేస్తారని ఆమె ధీమా వ్యక్తం చేసింది. ఇక బెంగళూరు సిటీతో ఉన్న కనెక్షన్ గురించి చెబుతూ.. తనకు ఇక్కడి ఫుడ్ అంటే చాలా ఇష్టమని చెప్పింది. "నాకు బెంగళూరులోని రామేశ్వరం కేఫ్ అంటే పిచ్చి. అక్కడ దొరికే ఫిల్టర్ కాఫీ, గడ్ బడ్ ఐస్ క్రీమ్ నా ఫేవరెట్. కాకపోతే ప్రస్తుతం నేను డైట్ లో ఉన్నాను కాబట్టి వాటిని తినలేకపోతున్నాను" అంటూ తన బాధను క్యాజువల్ గా పంచుకుంది. ఒక స్టార్ హీరోయిన్ అయి ఉండి కూడా ఎలాంటి బేషజాలు లేకుండా తన మనసులోని మాటను ఓపెన్ గా చెప్పడం అక్కడి వాళ్లకు నచ్చింది. ఈ సినిమాలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ తో కలిసి నటించిన అనుభవాన్ని కూడా జాన్వీ గుర్తుచేసుకుంది. " శివన్నతో నాకు కేవలం ఒక్క చిన్న సీన్ మాత్రమే ఉంది. కానీ ఆ ఒక్క సీన్ లోనే ఆయన కళ్లల్లో ఉన్న నటుడి పవర్ ఏంటో నాకు అర్థమైంది. ఒక గొప్ప యాక్టర్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడం నా అదృష్టం, భవిష్యత్తులో ఆయనతో పూర్తి స్థాయి సినిమా చేయాలని కోరుకుంటున్నాను" అని శివన్నపై తనకున్న గౌరవాన్ని చాటుకుంది. ఇక బెంగళూరు ఈవెంట్ లో జాన్వీ కపూర్ తన స్పీచ్ తో అటు కన్నడ ఫ్యాన్స్ ను, ఇటు మెగా అభిమానులను బాగా ఖుషీ చేసింది. ఒక పక్కా విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా వస్తున్న పెద్ది సినిమాలో జాన్వీ క్యారెక్టర్ లో ఒక మంచి సిన్సియారిటీ ఉంటుందని ఇప్పటికే టీమ్ గట్టి నమ్మకంతో ఉంది. మరి ఈ క్రేజీ ప్రాజెక్ట్ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి.



కాజల్ అగర్వాల్ సాఫ్ట్ లగ్జరీ వైట్ లినెన్ ఫోటోషూట్లో సొగసును ప్రసరిస్తుంది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965